# నామ ముత్తయ్య ట్రస్ట్ సేవలు భేష్

- నామ ముత్తయ్య ట్రస్ నేతృత్వంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు
- పేదలకు నామ చేయూతనందిస్తున్న ట్రస్ట్





పాలేరు, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్ ): నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ సేవలు ఎంతో అద్భుతమని పలువురు వక్తలు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ లోక్‌సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో బుధవారం కూసుమంచి మండలం నాయకన్‌గూడెంలోని అన్ని ఆటో అడ్డాల్లో పార్టీ మండల అధ్యక్షులు వేముల వీరయ్య, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, పార్టీ జిల్లా నాయకులు మల్లీడి వెంకన్న చేతుల మీదుగా ఆటో కార్మికులందరికీ పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సేవకు అడ్డా నామ నాగేశ్వరరావు అన్నారు. ఒక వైపు ప్రజా ప్రతినిధిగా, మరో వైపు తన తండ్రి నామ ముత్తయ్య పేరు మీద స్థాపించిన ట్రస్ట్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున విభిన్నసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఘనత నామ నాగేశ్వర రావుకే దక్కు తుందన్నారు. గతంలో పాలేరు నియోజకవర్గంలో మంచినీటితో అలమటించిన అనేక గ్రామాలకు వాటర్ ట్యాంకులను పంపించి, ఇంటింటికి మంచినీటిని అందించిన ఘనత కూడా నామ ముత్తయ్య ట్రస్ట్‌కే ఉందన్నారు. సేవకు ప్రతిరూపం నామ నాగేశ్వరరావు అని, ఆయన నేతృత్వంలో జిల్లాలో ఎంతో అభివృద్ధి జరిగిందని, జరుగుతుందని అన్నారు. కార్మిక పక్షపాతి కనుకనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో భారీ ఎత్తున ఆటో కార్మికులందరికీ ఖాకీ చొక్కాలు పంపిణీ చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతూ వస్తుందన్నారు. నిత్యం పేదల పక్షాన నిలిచే నామ నాగేశ్వరరావుకు పేదలంటే ఎంతో అభిమాన మని, అందుకే పేదలకు ఏ కష్టమొచ్చినా నేనున్నాంటూ ముందుకు వచ్చి, సాయం చేయడం ఆయన నైజం అన్నారు.ఆర్థిక స్థోమత లేక ఆస్పత్రుల్లో సరైన వైద్యం చేయించుకోలేని పేద వర్గాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా పెద్ద ఎత్తున చేయూతనందిస్తున్న ఎంపీ నామకు రానున్న కాలంలో మరింత అండగా ఉండి,మంచి మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కూసుమంచి మండల అధ్యక్షులు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాష, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, పార్టీ జిల్లా నాయకులు మల్లీడి వెంకన్న , నాయకన్ గూడెం సర్పంచ్ కాసాని సైదులు, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాణోత్ శ్రీను నాయక్, నాయకులు వీరవెల్లి వెంకటేశ్వర్లు, వేదాద్రి నర్సింహారావు, కొక్కిరేణి సీతారాములు, బొలికొండ శ్రీకాంత్, కూసుమంచి శివాలయం డైరెక్టర్ నలగాటి నాగయ్య, ఆత్మ డైరెక్టర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు వడిత్య కోటి జాదవ్, కూసుమంచి మండల సోషల్ మీడియా నుంచి వడిత్య బాలకృష్ణ, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కపరబోయిన వెంకన్న, ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్



ములుగు, ఆగస్టు 16 (తీన్మార్ న్యూస్): మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్. ములుగు మండలం జీవంతరావుపల్లి గ్రామానికి చెందిన 10టీవీ రిపోర్టర్ శరత్ కుమార్ తండ్రి ముకులోతు సమ్మయ్య
ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా బుధవారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్ర పటానికి పూలతో నివాళ్లర్పించారు.
అతడి మరణం బాధాకరమని, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# గొర్రెలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందాళ



పాలేరు, ఆగస్ట్ 16 (తీన్మార్ న్యూస్): గొల్ల కురుమల కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకం చేపట్టినట్లు ఎమ్మెల్యే కందాల అన్నారు. బుధవారం కూసుమంచి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 2వ విడత గొర్రెలను పంపిణీ చేశారు. మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన 8మంది లబ్ధిదారులకు గొర్రెలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ , ఆత్మ కమిటీ చైర్మన్ రామసహాయం బాలకృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, సర్పంచ్ మందడి వెంకట పద్మ రెడ్డి , బీసీ నాయకుడు మల్సూర్, కో ఆప్షన్ సభ్యులు అలి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కాగితాలకే పరిమితమైన

# హరితహారం మొక్కలు



ఆసిఫాబాద్:ఏటా నిర్వహించే హరితహారం కార్యక్రమానికి శాఖల వారీగా ఘనమైన లక్ష్యాలు నిర్దేశించుకోవడం, భారీగా నిధులు వెచ్చించడం తప్పితే, క్షేత్ర స్థాయిలో పచ్చదనం కనిపించడం లేదు. లెక్కల కోసం నాటిన మొక్కలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. నాటిన వాటిని రక్షించకపోవడం, నర్సరీల్లో సైతం పర్యవేక్షణ కొరవడటం వల్ల విత్తు దశ నుంచే మొలకకు నిర్లక్ష్యం అనే రోగం అంటుకుంటోంది. వెరసి హరిత లక్ష్యానికి విఘాతం కలుగుతోంది. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో సరిపడా నీళ్లు లభించక నాటిన, నర్సరీల్లో మొలకలు ఎండిపోతున్నాయి. రహదారుల వెంట, ప్రకృతివనాల్లో వందలాది మొక్కలను నాటకుండానే వృథాగా పడేశారు. అనేక నర్సరీల్లోనూ మొక్కలు కుప్పలుగా పడేసి ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా అటవీశాఖవి 16 నర్సరీలు, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నవి 335 నర్సరీలున్నాయి. వీటి పరిధిలో 54.97 లక్షల మొక్కలను పెంచుతున్నారు. ఈ సంవత్సరం జిల్లాలో 35 లక్షల మొక్కలను నాటాలన్నది అధికారుల లక్ష్యం. గతేడాది 38 లక్షలు నాటారు. ప్రస్తుతం తగిన పర్యవేక్షణ లేకపోవడం వల్ల చాలా నర్సరీల్లో ఇంకా మొలకలు రాలేదు. వచ్చినవి నీరు పట్టకుంటే పనికిరాకుండా పోయే ప్రమాదముంది. రహదారుల వెంట, చెరువు, కాలువల గట్లు, ప్రభుత్వ భవనాలు, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటుతున్నా.. నిర్వహణ గాలికొదిలేస్తున్నారు. విత్తే దశ నుంచి మొక్క నాటే వరకు ప్రతీ దశలో నిధులు ఖర్చు చేస్తున్నారు. నర్సరీలో మొక్కను తీసుకుని రవాణా ఛార్జీలు, గుంత తవ్వడం, నాటడం వరకు రూ.30 ఖర్చు చేస్తున్నారు. గతేడాది జిల్లా వ్యాప్తంగా 29 లక్షల మొక్కలు నాటగా.. ఇందుకు రూ.8.7 కోట్లు ఖర్చు చేశారు. రహదారుల పక్కన నాటిన మొక్కలకు ఉతకర్రకు రూ.17, చుట్టూ ముళ్ల కంచె, రక్షణగా జాలీ ఏర్పాటు చేయడానికి రూ.170 వెచ్చిస్తున్నారు. ముళ్ల కంచెలు, రక్షణ జాలీలు చాలాచోట్ల కనుమరుగు అయ్యాయి. మొక్కలు లేకుండా కేవలం ఉతకర్రలే మిగిలాయి. లో నర్సరీల్లో మొక్కలకు తప్పనిసరిగా నీటిని అందించాలని పంచాయతీ అధికారులకు చెప్పాం. రహదారుల పక్కన నాటిన వాటికి సైతం రక్షణ చర్యలు తీసుకుంటాం. తిర్యాణి మండలం గడలపల్లి నర్సరీలో నీరు లేక ఎండిపోతున్న మొక్కలు ఇవి. పల్లెల్లోని అనేక నర్సరీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. లో స్థానికంగా నీరు అందుబాటులో లేకపోవడం, పంచాయతీలకు నిధుల లేమితో పెరిగే మొక్కలకు తగినంత నీటిని పట్టలేకపోతున్నారు.

# చదువుకునే పిల్లలు అంటే నాకు ఇష్టం : ఎమ్మెల్యే కందాళ

## విద్యార్థులకు చేతనైనా సహాయం అందిస్తున్నాను ప్రతి ఏటా నలుగురు పిల్లలను చదివిస్తున్నాం






పాలేరు, ఆగస్ట్ 16 (తీన్మార్ న్యూస్): ప్రతి మనిషికి జీవితంలో విద్య చాలా ముఖ్యమైనది. నాకు మొదటి నుండి చదువుకునే పిల్లలంటే చాలా ఇష్టం. చదువుకునే ప్రతి విద్యార్థికి నాకు చేతనైన సహాయం అందిస్తామని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గానికి ఇంజనీరింగ్, నర్సింగ్, ఫిషరీస్ పాలిటెక్నిక్ కాలేజీకి మంజూరు చేసిన సందర్భంగా ఖమ్మం రూరల్ మండలంలో సీఎం కేసీఆర్ కు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. చదువుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుందని, పిల్లలు ఉన్నత చదువులు చదివి తమ తల్లిదండ్రులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. విద్య యొక్క గొప్పతనం తెలిసిన వాడిని అందుకే గత 40 ఏండ్లుగా ప్రతి ఏడాది నలుగురు పిల్లలను చదివిస్తున్నట్టు తెలిపారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడారు.. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో అసంపూర్తిగా మిగిలి ఉన్న రోడ్ల పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే మున్నేరుపై మరో బ్రిడ్జి త్వరలోనే శాంక్షన్ వస్తుందని అన్నారు. అభివృద్ధి అనేది ఒకే రోజు జరిగేది కాదని, అది నిరంతరంగా కొనసాగే ప్రక్రియ అన్నారు. రైల్వే లైన్ వలన రూరల్ మండలంలోనీ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నియోజకవర్గంలోనీ రైతులకు ఇబ్బంది ఉండదని అన్నారు.

ఎన్నికల వరుకే రాజకీయాలు తరువాత ప్రజలు అంత ఒక్కటేనని, అంత మన వారే అన్నారు. సీఎం కేసీఆర్ చెప్పిన ప్రతి మాట తుచా తప్పకుండా నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రతి ఒక్కరికీ సహాయం అందిస్తున్నామని అన్నారు.

రాజకీయాల కోసం మాయమాటలు చెప్పే వారి మాటలు నమ్మొద్దని, ఎవరేమి చేస్తున్నారో యువత ఆలోచించాలని కోరారు. మంచి చేసే బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాలుగు మండలాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అందని ఆరోగ్య కిట్లు



మంచిర్యాల : బాలికా విద్యకు ప్రాధాన్యమిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు అవకాశాలు కల్పిస్తున్నామని ప్రభుత్వాలు, పాలకులు చెబుతున్నా అది ప్రకటనలకే పరిమితమవుతోంది. కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో సదుపాయాల గురించి పట్టించుకోకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలని అవగాహన కల్పిస్తున్నా ప్రభుత్వం క్షేత్రస్థాయిలో వసతులను విస్మరిస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 మండలాల్లో కస్తూర్బా విద్యాలయాలు కొనసాగుతున్నాయి. ఆరు నుంచి ఇంటర్ వరకు బోధనలు సాగుతున్నాయి. ఇందులో చదివే బాలికల వ్యక్తిగత పరిశుభ్రత ప్రశ్నార్థకంగా మారింది. విద్యాశాఖ ఏటా వివిధ రకాల వస్తువులతో కూడిన కిట్లు గతంలో అందజేసేది. కొవిడ్ నేపథ్యంలో మూడేళ్లుగా పంపిణీ పూర్తిగా నిలిచిపోయింది. సబ్బు, కొబ్బరి నూనె, టూత్‌పేస్టు శానిటరీ ప్యాడ్స్ తదితర 16 వస్తువులతో కూడిన కాస్మొటిక్ కిట్లు ప్రతి మూడు నెలలకోసారి ఇచ్చేవారు. ఈ విద్యాసంవత్సరం ముగింపు దశలో ఉన్నా పట్టించుకునేవారు కరవయ్యారు. ఆరోగ్య కిట్లకు బదులుగా నెలకు రూ. 100 ఇవ్వనున్నట్టు నిర్ణయించి జిల్లా విద్యాశాఖలకు సమాచారం అందించారు. ఇందుకు విద్యార్థుల చేత బ్యాంకు ఖాతాలు తెరిపించి సంబంధిత వివరాలు ప్రభుత్వానికి అందజేశారు. ఈ ప్రక్రియ గతేడాదే పూర్తయినా ఇంతవరకు ఖాతాల్లో నగదు జమ కాలేదు. పాఠశాలలు ప్రారంభమై ఈ ఏడాది 10 నెలలు గడుస్తున్నా ఎప్పుడిస్తారో అధికారులకు సమాచారం లేదు. ప్రభుత్వం నుంచి సరఫరా నిలిచిపోవడంతో ప్రస్తుతం విద్యార్థినులు ఇంటి నుంచే సామగ్రి తెచ్చుకుంటున్నారు. ఒక్కో విద్యార్థినికి నెలకు రూ. 400 వరకు ఖర్చవుతోంది. ఇవీ తమకు భారంగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెచ్చుకున్న వస్తువులు అయిపోగానే మళ్లీ కొనడానికి బాలికలు ఉపాధ్యాయులకు సమాచారం ఇస్తే వారు తల్లిదండ్రులకు చెప్పాల్సి వస్తోంది. ప్రభుత్వం నుంచి స్పష్టత లేకపోవడంతో నిరుపేద విద్యార్థులకు ఆర్థికంగా భారంగా మారింది.

# ముందుకు సాగని మరమగ్గాల ఆధునికీకరణ



సిరిసిల్ల: జిల్లా వస్త్రోత్పత్తి పరిశ్రమలోని మరమగ్గాల ఆధునికీకరణ మూడేళ్లుగా ముందుకు సాగడం లేదు. 2017-20లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నూరు శాతం రాయితీతో ఆధునికీకరణకు ప్రణాళికలు చేశాయి. అందులో జిల్లా నుంచి 15,000 మరమగ్గాలను ఆధునికీకరించుకునేందుకు యజమానులు ముందుకొచ్చారు. దీనిలో ఒక్కో మరమగ్గానికి గరిష్ఠంగా రూ.40 వేల వరకు ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సగం చెల్లించేలా ప్రణాళికలు చేశారు. ఆధునికీకరణ చేసే కంపెనీల ఎంపిక, దరఖాస్తుల పరిశీలన దశలో కేంద్ర రాయితీలో రూ.7 వేలు తగ్గిస్తున్నట్లు రాష్ట్ర టెక్స్‌టైల్ కమిషన్‌కు లేఖ పంపారు. అప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించింది. దీంతో వాటాలు తేలక ఆ ప్రక్రియ సందిగ్ధంలో పడింది. అప్పటికే దరఖాస్తు చేసుకున్న ఎనిమిది వేల మరమగ్గాలకు రాష్ట్రం ప్రభుత్వం వాటా నుంచి ఆధునికీకరించారు. 2019-20లో బతుకమ్మ చీరల్లో డిజైన్లు మార్చారు. వాటిని డాబీ, జకార్డు అమర్చిన మరమగ్గాలపై మాత్రమే ఉత్పత్తి చేయాలి. మహారాష్ట్ర, గుజరాత్ పరిశ్రమల్లోని మగ్గాలపై వాడిన పరికరాలను కొనుగులు చేసి ఇక్కడి వాటికి అమర్చి వస్త్రోత్పత్తి చేశారు. ఇలా ఒక్కో మగ్గానికి గరిష్ఠంగా రూ.20 వేల వరకు ఖర్చయింది. వీటికైనా ప్రభుత్వం రాయితీ ఇవ్వాలని పరిశ్రమ వర్గాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. రాయితీలు కొత్త పరికరాలకు మాత్రమే వర్తిస్థాయనే నిబంధన ఉండటంతో నిరాశ ఎదురైంది. బతుకమ్మ చీరల ఉత్పత్తిలో మీటరుకు రూపాయి చొప్పున చెల్లిస్తుండటంతో మూడేళ్లుగా తాత్కాలిక ఉపశమనం లభిస్తోంది. పూర్తిస్థాయి ఆధునికీకరణ మాత్రం నోచుకోవడం లేదు. టెక్స్‌టైల్ పార్కులో ర్యాపియర్ మగ్గాలున్నాయి. వీటి ఆధునికీకరణ రెండు విధాలుగా ఉంది. అందులో ఒకటి మగ్గాలకు డాబీ, జకార్డు పరికరాలు అమర్చితే చేతి రుమాలు మొదలు పట్టుచీరల వరకు డిజైన్లకు అనువుగా ఉత్పత్తి చేయొచ్చు. రెండోది ర్యాపియర్ మగ్గాల స్థానంలో ఎయిర్, వాటర్‌జెట్ మగ్గాలను ఏర్పాటు చేయడం. ఇప్పుడున్న ర్యాపియర్ మగ్గాలపై ఒక షిఫ్టునకు ఒక మగ్గంపై 50 మీటర్ల వస్త్రం ఉత్పత్తి అయితే, ఎయిర్‌జెట్ మగ్గంపై 250 మీటర్లు ఉత్పత్తి చేయొచ్చు. అందులో ఆర్పీఎం (రెవల్యూషన్ ఫర్ మినిట్) బట్టి ఉత్పత్తి ఉంటుంది. దీనిలో ఒక్కో మగ్గానికి రూ.50 లక్షల వరకు ఖర్చవుతుంది. వీటిపై అధ్యయనం చేసేందుకు గతేడాది టెక్స్‌టైల్ పార్కులోని యజమానులు మహారాష్ట్ర, చెన్నైల్లోని వస్త్రోత్పత్తి ప్రాంతాలను సందర్శించి వచ్చారు. తర్వాత రాష్ట్ర చేనేత, జౌళిశాఖ పార్కులోని యజమానులతో సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం టీ-ట్యాప్ (తెలంగాణ టెక్స్‌టైల్ అపారల్ పాలసీ) గురించి వివరించారు. దాదాపు 20 మంది యజమానులు టీ-ట్యాప్ పథకంలో ఆధునికీకరణకు ఆసక్తి చూపారు. దీనిలో కొంత మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు కూడా చేసుకున్నారు. ఆరు నెలలుగా పరిశీలన దశలోనే ఉన్నాయి. ఈ పథకంలో ఒక యూనిట్‌కు మహిళలకు 35 శాతం, పురుషులకు 25 శాతం ప్రభుత్వం రాయితీ ఇవ్వనుంది. అయితే యజమానులు యూనిట్ ఏర్పాటు చేసుకున్న ఎన్ని నెలల్లో రాయితీ విడుదల అవుతుందనేది స్పష్టత లేకపోవడంతో యజమానులు కొంత వెనకడుగు వేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం నుంచి స్పష్టత రావాలి.

# మహిళా సంఘాల వివరాలు ఇక యాప్‌లోనే



పాన్‌గల్ :మహిళా సంఘాలను ఏర్పాటుచేసి వారి అభ్యున్నతికి కృషిచేస్తున్నాయి. ఈ సంఘాల వారికి బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలు, పలు రాయితీ పథకాలను అమలుచేస్తున్నాయి. తాజాగా కేంద్రం పొదుపు సంఘాల సభ్యుల ప్రగతిపై ఆరా తీసేందుకు 'లఖ్‌పతి దీదీ యాప్'ను తీసుకొచ్చింది. ఈ యాప్‌లో వారి ప్రగతి ఎలా ఉంది? లక్ష్యాలు ఏ మేరకు చేరారనే విషయాలను నమోదు చేస్తున్నారు. ఫలితాల ఆధారంగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 48,441 సంఘాలున్నాయి. వాటిలో 5 లక్షలకు పైగా మహిళలు సభ్యులుగా ఉన్నారు. పొదుపు సంఘంలో చేరకముందు వారి పరిస్థితి ఏమిటి..? చేరాక ఆర్థిక పరిస్థితుల్లో ఏమైనా మార్పులు ఉన్నాయా.. అని క్షేత్రస్థాయి సిబ్బంది ఆరా తీస్తున్నారు. ఎన్నిసార్లు బ్యాంకు లింకేజీ తీసుకున్నారు? రుణ వాయిదాల చెల్లింపులు ఎలా ఉన్నాయి? వంటి విషయాలను ఈ యాప్‌లో నమోదు చేస్తున్నారు. స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పితే ఎంత పెట్టుబడితో ప్రారంభించారు? ఆదాయం ఎలా ఉందనే విషయాలను క్రోడీకరిస్తున్నారు. జాతీయ జీవనోపాధుల మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం) ఆధ్వర్యంలో ఈ యాప్‌ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఇందులో నమోదు చేసిన వివరాల ఆధారంగా మహిళా సంఘాల ప్రస్తుత పరిస్థితిని కేంద్రం అంచనా వేయనుంది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు వరమా ? శాపమా ?

సహజ, ఖనిజ నిక్షేపాలే కొన్ని దేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్న వాస్తవం. 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్స్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం పారంభించింది. ఇన్స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఓ దశాబ్దం తర్వాత అంటే 1970–77 మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకు ముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతం కావడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. బ్యాటరీ తయారీలో కీలకమైన లిథియమ్ నిల్వలను జమ్మూకాశ్మీర్‌లో ఇటీవల కనుగొన్నట్లు కేంద్ర గనుల శాఖ ప్రకటించింది. 59 లక్షల మెట్రిక్ టన్నుల లిథియం ఉన్నట్లు అంచనా వేసింది. ఈ అంచనా నిజమైతే ప్రపంచంలోనే అత్యధిక లిథియమ్ నిల్వలున్న దేశాల్లో భారతదేశం రెండో స్థానంలో ఉంటుంది. అంతేకాకుండా జమ్మూకాశ్మీర్, ఏపీ, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార?ండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణల్లో 51 చోట్ల ఖనిజ నిల్వలను గుర్తించారు. వాటిలో 5 బంగారు గనులు సైతం ఉన్నాయి. అంతేకాకుండా పొటాష్, మాలిబ్డినం వంటి లోహాలను గుర్తించారు. అయితే ఇలాంటి సహజ, ఖనిజ నిక్షేపాలు ఆయా ప్రాంతాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు, భవిష్యత్తుకు వరమా? శాపమా? అనే చర్చ అవసరమవుతున్నది. లిథియమ్ అయినా ఇతర ఖనిజ నిక్షేపాలైనా వాటిని మైనింగ్ చేసి, వెలికి తీయాలంటే ప్రకృతి, పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. నేల, నీరు, గాలి కలుషితమవుతాయి. ఉదాహరణకు ఒక టన్ను లిథియమ్‌ను ఉత్పత్తి చేయడానికి 2.2 మిలియన్ లీటర్ల నీరు అవసరమవుతుంది. పర్యావరణంపై పడే ప్రభావాన్ని పట్టించుకోకుండా లిథియమ్‌ను వెలికి తీయడానికి ప్రయత్నిస్తే 'జోషి మఠ్' లాంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదముంటుంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో వాడే బ్యాటరీల్లో లిథియమ్‌ను వినియోగిస్తున్నారు. దీంతో కర్బన ఉద్గారాలు ఎంతో మేర తగ్గించవచ్చని వాదించే వారూ ఉన్నారు. అయితే లిథియమ్ మైనింగ్ ద్వారా ఉత్పత్తి అయ్యే కర్బన ఉద్గారాలను కూడా మనం తోసిపుచ్చలేం. లాభనష్టాలను బేరీజు వేసుకొని, అన్నింటిని సమతుల్యం చేసి ముందుకు సాగితేనే ఫలితముంటుంది. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో లిథియమ్ వెలికితీతపై ఇప్పటికే అర్జెంటీనా, బొలీవియా వంటి దేశాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. కేంద్ర గనుల శాఖ అంచనా వేసినట్టు జమ్మూకాశ్మీర్‌లో 59 లక్షల టన్నుల లిథియమ్ నిల్వలు ఉండి, పర్యావరణంపై కనీస ప్రభావంతో వాటిని వెలికితీసినా.. అది దేశ ఆర్థిక వ్యవస్థకు, భౌగోళిక పరిస్థితులకు ఏ మేరకు లాభసాటిగా ఉంటుందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. చమురు నిల్వలను కనుగొన్నప్పుడు గల్ఫ్ దేశాలు జాక్ పాట్ కొట్టినట్టే భారతదేశ పరిస్థితి ఉండబోతున్నదనే వాదనా ఉన్నది. ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే వివిధ దేశాల్లో పెద్ద ఎత్తున సహజ నిక్షేపాలను కనుగొన్నప్పుడు ఆ దేశాలపై పడ్డ ప్రభావాన్ని చూస్తే అనేక ఆసక్తికర విషయాలను మనం గమనించవచ్చు. కొన్ని దేశాలు సానుకూల పరిస్థితులను సృష్టించుకొని అభివృద్ధి దిశలో పయనించగా, సరైన ప్రణాళికలు లేకుండా మరికొన్ని దేశాలు దీర్ఘకాలికంగా అనేక రంగాల్లో వెనకబాటుకు గురయ్యాయి. గతంలో గల్ఫ్ దేశాలతోపాటు నార్వే, ఆస్ట్రేలియా, రువాండా లాంటి దేశాల్లో పెద్ద ఎత్తున చమురు నిల్వలను కనుగొన్నారు. వీటి వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయి. అదే సమయంలో వీటికి భిన్నమైన ఉదాహరణలు సైతం మనకు కనిపిస్తాయి. సహజ, ఖనిజ నిక్షేపాలే కొన్ని దేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్న వాస్తవం. 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్స్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం ప్రారంభించింది. ఇన్స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఓ దశాబ్దం తర్వాత అంటే 1970–77 మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకు ముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతం కావడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. అంతేకాకుండా 1908లో ఇరాన్‌లో ఆయిల్ నిల్వలను కనుగొన్నారు. అక్కడ ఇతర రంగాలు అభివృద్ధి చెందకపోవడం, అక్షరాస్యత అంతంతమాత్రంగానే ఉండడంతో పెట్టుబడులు, మానవ వనరులన్నీ 'ఆయిల్' రంగం వైపు మళ్లాయి. దీంతో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం ఒకే వనరుపై ఆధారపడి నడపాల్సి వచ్చింది. దీంతో మిగిలిన రంగాలు భారీ నష్టాలను చవిచూశాయి. ఎన్నో సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలున్నా అవినీతి, సరైన ప్రణాళిక లేకపోవడంతో కాంగో, జింబాబ్వే లాంటి దేశాలు ఇప్పటికీ పేదరికంలోనే మగ్గుతున్నాయి. గల్ఫ్ దేశాల కరెన్సీ పూర్తి స్థాయిలో పెట్రో ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నది. ఇతర ఎలాంటి వస్తువులను ఆ దేశాలు ఎగుమతి చేయవు. దీంతో 'డచ్ డిసీజ్' లాంటి పరిస్థితులను అవి ఎదుర్కోలేదు. అదే సమయంలో ఆస్ట్రేలియా, నార్వే దేశాలను పరిశీలిస్తే ఖనిజ నిక్షేపాలతోపాటు ఇతర రంగాలపై కూడా దృష్టి సారించాయి. విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో పెద్ద ఎత్తున ఖర్చు చేసి 'డచ్ డిసీజ్' లాంటి పరిస్థితులు రాకుండా తప్పించుకోగలిగాయి. అంతేకాకుండా సౌది, దుబాయి, యుఎఇ వంటి దేశాలు తమ ప్రాంతాలను టూరిస్ట్ హబ్ లుగా మార్చి తమ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నా యి.ఎంత పెద్ద ఎత్తున సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు దొరికినా..పూర్తి స్థాయిలో వాటిపై ఆధారపడకపోవడమే మంచిది. ఆనిక్షేపాల వద్ద ఒకరిద్దరు వ్యాపారులు మాత్రమే లాభపడేలా కాకుం డాసరైన ప్రణాళికలు రూపొందించి ప్రజలందరికీ లాభం జరిగేలా చర్యలు చేపట్టాలి. ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి లాభాలను విద్య, మౌలికసదుపాయాల కల్పనలో ఖర్చు చేయాలి.

# వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాల ఎదురుదాడి

- రాష్ట్ర ఏఐసీసీ అబ్జర్వర్ ముందే ఘర్షణకు దిగిన కార్యకర్తలు
- కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు పోరాటం చేయాలి
- కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం
- ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ పార్లమెంటు, ఏఐసీసీ అబ్జర్వర్ పి.వి మోహన్





వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 16 (తీన్మార్ న్యూస్): వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం ఎంవైఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించుకోవడం జరిగింది. వనపర్తి శాసనసభ నియోజకవర్గ సమక్ష సమావేశానికి విచ్చేసినటువంటి నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఏఐసీసీ అబ్జర్వర్ పివి మోహన్ కి మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ కార్యదర్శి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, శాల్వా కప్పి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ పార్లమెంటు, ఏఐసీసీ అబ్జర్వర్ పి.వి మోహన్, మరియు టిపిసిసి ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ మల్లు రవి, మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ కార్యదర్శి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి వనపర్తి పెద్దమందడి ఎంపీపీ మెగా రెడ్డి గారు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు ఏఐసిసి అబ్జర్వర్ పి.వి మోహన్, మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అబ్జర్వర్ గా రావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు అందరూ గెలుపు కోసం పోరాటం చేయాలి జిల్లాలో ఉండే అన్ని జిల్లా కమిటీలు పట్టణ కమిటీలు మండల కమిటీలు గ్రామ కమిటీలు అన్ని పది రోజుల్లో పూర్తి చేసుకుని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరూ కృషి చేయాలి రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి అందరూ కష్టపడి పని చేయాలని అన్నారు. మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం లో ఏఐసిసి పిలుపుమేరకు పిసిసి పిలుపుమేరకు పార్టీ ఏ ఆదేశం ఇచ్చిన ఆ విషయం ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి ఇప్పటికే వనపర్తి నియోజకవర్గంలో రైతు రచ్చబండ కానీ హాత్ సే హాత్ జోడో పాదయాత్ర కానీ నేను నాలుగుసార్లు ప్రజల్లోకి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ రేపు అధికారంలోకి వస్తే ఇచ్చే పథకాలు అన్ని ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ మ్యానుఫ్యాక్చర్ లో పెట్టిన కరపత్రాలను ఇంటి ఇంటికి వెళ్లి చెప్పడం జరిగింది ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు ప్రజలు ఎప్పుడూ మర్చిపోరు ప్రజల్లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన మోసాల గురించి ప్రజలు కేసీఆర్ ను నమ్మడం లేదు అబద్ధపు మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నాడు రేపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తాం 18 సంవత్సరాలు నిండిన విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తాం మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం అందిస్తామని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉండే నాయకుడిని ప్రజలు ఎప్పుడూ మర్చిపోరు కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఈ నాలుగు నెలలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రేపు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసికట్టుగా పనిచేసి పార్టీ ఏ పిలుపునిచ్చిన అది ప్రజల్లోకి తీసుకువెళ్లి రేపు రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడానికి యువజన కాంగ్రెస్ నాయకులను కీలక పాత్ర వహించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కి పెరుగుతున్న బలాన్ని చూసి బిజెపి ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం ఓర్చుకోలేక కాంగ్రెస్ పార్టీ మీద బండాలు వేస్తూ మాయ మాటలు చెబుతున్నారు. రేపు అధికారం వచ్చేది కాంగ్రెస్ పార్టీ కావున యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రౌండ్ లెవెల్ లో పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. సభాధ్యక్షులు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మరియు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, పాల్గొన్నారు. కావున వనపర్తి నియోజకవర్గం జిల్లా అధ్యక్షులు వనపర్తి పట్టణ అధ్యక్షులు మాజీ జిల్లా అధ్యక్షులు మాజీ పీసీసీ సభ్యులు మాజీ పట్టణ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్స్ మాజీ కౌన్సిలర్స్ అన్ని మండలాల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ మహిళ మత్స్యకార సోషల్ మీడియా దివ్యాంగుల జిల్లా నాయకులు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, ఎంపిపి లు జెడ్పిటిసి సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ సేవాదళ్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.సభ ప్రారంభమైన తర్వాత రెండు వర్గాలలో ఒకరిని మించి మరొకరు నినాదాలు చేయడంతో యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ, నాయకులు మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది. రెండు వర్గాలు కలిసి ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడం జరిగింది. మాజీ మంత్రి చిన్నారెడ్డి, వర్సెస్ రాష్ట్రయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, మధ్య మరోసారి విభేదాలు రావడంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది.మాజీమంత్రి మల్లురవి జోక్యంతో గొడవ సద్దుమణిగింది.

# బీసీలకు రాజ్యాధికారం అందని ద్రాక్షగానే మిగిలింది

దేశంలో అత్యధిక ఓటర్లు బీసీ కులాల వారే అనే విషయం ప్రతి నాయకుడికి తెలుసు. కానీ వారికి రాజ్యాధికారం ఇవ్వడానికి అంగీకరించరు. బిసి కుల గణన విషయంలో ప్రజలను మభ్యపెడుతూ తప్పుదోవ పట్టించడం గాక, వారిని మరిపించి మురిపించే ప్రయత్నం చేయడమే తప్ప ఎలాంటి ప్రయోజనం లేదు అనే విషయం ప్రతి బీసీ ఓటరుకు తెలుసు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికి బి సి కుల గణన కలగానే మిగిలిపోయింది. స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపునిచ్చిన బీసీ కులాలకు రాజ్యాధికారం కలగానే మిగిలిపోయింది. దేశ జనాభాలో 75 శాతం బి సి వారు ఉండగా వారికి సరైన రాజ్యాధికారం లేకపోవడం శోచనీయం. మన దేశంలో 1931లో తొలిసారిగా జనాభా లెక్కల సేకరణ ప్రారంభమైంది, ఆ సమయంలో మన దేశానికి అన్ని అధికారాలు లేవు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రతి పదేళ్లకోసారి జనాభా గణన చేపట్టాలని అంగీకరించారు. జనాభా లెక్కల ప్రక్రియ కొనసాగుతుండగా కుల గణన అంశం చర్చకు రాకపోవడం అత్యంత బాధాకరమైన విషయం. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జనగణన సేకరణ చేపడుతున్నారు తప్ప 70 యేండ్లు గడిచిన నేటికీ బి సి కుల గణన చేపట్టడం లేదు. బీసీ కులాల గణన వివరాలు చేపట్టాలని సుప్రీం కోర్టు, బీసీ కమిషన్ ఎన్నోసార్లు చెప్పినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు జాప్యం చేస్తున్నాయన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. బి సి కుల గణన వివరాలు చేపట్టక పోవడానికి బలమైన కారణమేంటో ప్రతి బీసీ ఓటరు తెలుసుకోవాలి. మన దేశంలో ఉన్నటువంటి రాజ్యాధికార వ్యవస్థలు, పార్లమెంట్ వ్యవస్థలు మరియు అసెంబ్లీ, కమిషన్ అనేక రాజకీయ పార్టీల కార్యనిర్వాహక శాఖలలో పనిచేస్తున్న వారు ఎంత శాతం? అందులో బి సి ల శాతం ఎంత? రాజకీయ నాయకులలో అత్యధిక శాతం పదవులు అనుభవించే వారి శాతం ఎంత? అనేది తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశ జనాభాలో 75 శాతం మంది బీసీ కులాలకు చెందిన వారు. కానీ రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్న వారిలో 75 శాతం మంది అగ్రవర్ణాలకు చెందినవారే కావడం మరింత బాధాకరం. అగ్రవర్ణాలు శాశ్వతంగా పాలించేలా బీసీ కులాలను అణిచివేతకు గురిచేస్తున్నారనడంలో సందేహం లేదు. జనాభా లెక్కలలో ఎస్సీ ఎస్టీ కులాల వారీగా లెక్కలు తీయడం వల్ల వారికీ సరైన రిజర్వేషన్లు దక్కుతున్నాయి. బి సి కులాలవారీగా ఎలాంటి లెక్కలు లేకపోవడం వల్ల రిజర్వేషన్ల వాటా శాతం కోల్పోవాల్సి వస్తుందనేది ముమ్మాటికీ నిజం. అన్ని రాష్ట్రాలలో ఇదే పరిస్థితి. ఎన్నికల సమయంలో మాత్రమే ఈ సరి మేము గెలిస్తే బిసిలకు రాజ్యాధికారం ఇస్తామని మురిపించి ఓట్లు దండుకుంటున్నారు తప్ప బి సి లకు ఎలాంటి అధికారాలు ఇవ్వడం లేదు.

### తెలంగాణలో బి సి లకు ప్రాధాన్యత కరువు:

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అనేకమంది బి సి లు. తెలంగాణ వస్తే తమ ఆకాంక్షలు నెరవేరి, విద్య, వైద్య, ఉద్యోగం ఉపాధి, ఆర్థిక స్వావలంబన లభిస్తుందని, తమ హక్కులకు రక్షణ కలుగుతుందని భావించి ఉద్యమాన్ని ఉధృతం చేయడమే కాకుండా పోలీస్ లాఠీ దెబ్బలకు వెనుతిరగకుండా, ఆత్మబలిదానాలకు కూడా లెక్కచేయకుండా అమరులైనారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వెన్నుదన్నుగా నిలిచి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నారు. అమరులంతా బీసీలే కావడం గమనార్హం. మృతుల కుటుంబాలకు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవటం శోచనీయం. స్వరాష్ట్రం వస్తే తమకు సరైన న్యాయం జరుగుతుందని భావించిన బి సి లకు 2014 ఎలక్షన్ లో నాయకులు ఈసారి గెలిస్తే బిసికుల గణన చేపడతామని హమిచ్చారు. కానీ నేటికీ హామీ నెరవేరలేదు. ఉద్యమానికి ఊపిరి గా నిలిచిన బి సి లకు ఎన్నికల్లో సరైన సీట్లు కేటాయించకుండా వివక్ష చూపింది. తొమ్మిదేండ్ల పాలనలో విసుగు చెందిన బి సి కుల సంఘాలు స్వాతంత్ర్యం వచ్చి 75 యేండ్లు దాటిన ఇంకెన్నాళ్లు అర్ధ బానిసలుగా బ్రతకాలి అనే ప్రశ్నలు మేధావుల్లో, యువతలో తలెత్తుతున్నాయి. అంతర్గత వివక్షను వ్యతిరేకిస్తూ రాజ్యాంగం సూచించిన తమ హక్కుల పరిరక్షణ కోసం, పాలనలో సరైన వాటా కోసం, సమిష్టి ఉద్యమాలు ఎంతైనా అవసరమని భావిస్తూ బి సి కుల సంఘాలన్నీ ఐక్యంగా, ఇక లక్ష్యంగా రాజకీయ ఉద్యమ వేదికలను ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నారు.

### అత్యధిక ఓటర్లైన పద్మశాలీయులకు రాజ్యాధికారంలో మొండిచేయి:

భారతదేశంలో ఎంతో గొప్ప చారిత్రక నేపథ్యం ఉన్న పద్మశాలీయులు దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల్లో సుమారు 2 కోట్ల 20 లక్షల మంది ఉన్నారు. పద్మశాలి సంఘం గణాంకాల ప్రకారం ఒక్క తెలంగాణలోనే 22 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు. ఇది అనధికారిక లెక్కల ప్రకారం మాత్రమే. అధికారిక లెక్కల ప్రకారం 23 లక్షల మంది ఓటర్లు ఉంటారు. నేటికీ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఓటర్లు ఉన్న పద్మశాలి రాజకీయంగా ఎదగలేక పోవడం బాధాకరం. రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే సత్తా ఒక్క పద్మశాలికే ఉందంటే అతిశయోక్తి కాదు. కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి నేతలకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చినా అగ్రకుల నాయకుల ఎత్తుగడలకు ముఖ్యమంత్రి కాలేకపోయారు. ఆ తర్వాత అగ్రవర్ణాల ఆధిపత్యం కోసం పద్మశాలీల కుల సంఘాలను విచ్ఛిన్నం చేసి వారిని ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడం తప్ప రాజకీయంగా ఎదగకుండా అణచివేశారు. ప్రత్యేక తెలంగాణ సాదించుకుంటే రాజకీయంగా ఎదుగుతామని భావించిన పద్మశాలీయులకు 9 ఏళ్ల పాలనలో ఎన్నో ఒడిదుడుకులు, ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. పద్మశాలి వర్గంలో ఉన్న మేధావులు, విద్యావంతులు, యువకులు బానిస బ్రతుకు బ్రతికే కన్నా పోరాడితే పోయేది ఏమి లేదని రాజ్యాధికార సాధన కొరకు మరియు 2023 ఎలక్షన్ లో పద్మశాలీయుల సత్తా చాటడం కోసం కుల సంఘాల్లాంటిని ఒకే వేదిక గా నిలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కనీసం ఈసారి అయినా అగ్రవర్ణాల నాయకులు పద్మశాలీయులను రాజకీయంగా ఎదగనిస్తారా లేదా అనేది ఎదురుచూడాల్సిన అవసరం ఉంది.



తెలంగాణ ఉద్యమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న బీసీ కులాలు తమ అస్తిత్వాన్ని పక్కనపెట్టి ఎలాంటి స్వార్థం లేకుండా చిత్తశుద్ధితో ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను పట్టించుకోకుండా బీసీ వ్యతిరేక ధోరణి అవలంబిస్తూ వచ్చింది. బి సి లకు టిక్కెట్ల పంపకం లో కూడా పూర్తి వ్యతిరేకత చూపింది.

### బీసీలందరు ఏకం కావాలి:

అగ్రవర్ణాల ఆధిపత్యంతో అణచివేతకు గురవుతున్న బీసీలంతా ఒకే గొంతుకతో రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని పలు బీసీ సంఘాలు సంకేతాలిస్తున్నాయి. రానున్న ఎన్నికల్లో బీసీల సత్తా చాటేందుకు కులాల వారీగా రాజకీయ పోరుబాట పట్టే సంఘాలు ఇప్పటి నుంచే సమావేశమవుతున్నాయి. ఏదిఏమైనా బీసీ ప్రజలంతా ఒక్కటిగా ఉండి హక్కుల పరిరక్షణ కోసం పోరాడితేనే రాజ్యాధికారం దక్కుతుందనేది జగమెరిగిన సత్యం.

లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు వచ్చినపుడు మాత్రమే బీసీలకు రాజ్యాధికారం అంశం మరియు బీసీ కుల గణన విషయం తెరపైకి వస్తున్నాయి. ఎన్నికల తర్వాత ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారు. మళ్ళీ ఐదేండ్ల తర్వాత ఎదో ఒక ఆశ చూపి ఓట్లు దండుకుంటున్నారు. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ కుల గణన ప్రక్రియను ప్రారంభించి బీసీలకు రాజ్యాధికారం అందించేలా కృషి చేయాలనీ ముక్తకంఠంతో దేశవ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాలన్నీ కోరుకుంటున్నాయి.

వ్యాసకర్త
కోట దామోదర్
మొబైల్: 9391480475

# అంతర్ జిల్లా ఫుట్ బాల్ టోర్నమెంట్ ను నిర్వహించడం అభినందనీయం

## వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

పెబ్బేరు, ఆగస్టు16( తీన్మార్ న్యూస్): ఫుట్ బాల్ అసోసియేషన్ ద్వారా అంతర్ జిల్లా ఫుట్ బాల్ టోర్నమెంట్ ను వనపర్తి జిల్లా పెబ్బేరులో నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆగస్టు,16 నుండి 18 వరకు వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని పి.జే.పి క్రీడా మైదానంలో అంతర్ జిల్లా స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించగా బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి క్రీడలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. ప్రతి క్రీడాకారునిలో ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, సాటి క్రీడాకారుని లో ఉన్న ప్రతిభను గుర్తించి వారితో పోటీపడి ప్రతిభను నేర్చుకోవాలి తప్ప తక్కువ చేసి చూడవద్దని దీనినే క్రీడా స్ఫూర్తి అంటారు అని వివరించారు. వనపర్తి జిల్లా చాలా ప్రత్యేకత కలిగిందని, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులను అందించిన జిల్లా వనపర్తి అని తెలిపారు.ఇక్కడ ఉన్న ప్రత్యేకతలను తెలుసు కోవాలని, జూరాల, రంగాపూర్, బీచుపల్లి వంటి ప్రాంతాలను సందర్శించాలని తెలిపారు.ఈ ప్రాంతం చిరకాలంగా మీ మదిలో గుర్తుండిపోవాలని చెప్పారు.ఆటల ద్వారా తమ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు. గెలుపు ఓటములు సహజమని, గెలిచిన వారు ఓడిన వాళ్ళను వారు పోరాడిన తీరును మెచ్చుకోవాలి సూచించారు. మరడొన, మెస్సీ, రోనాల్డో వంటి అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో క్రీడా సంస్కృతి సాంప్ర దాయాలను పాటిస్తున్నందుకు ఫుట్ బాల్ అసోసియేషన్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. క్రమశిక్షణతో ఆటలు ఆడితే నైపుణ్యం, సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు.ఏ ప్రాంతంలో వెళ్లి టోర్నమెంట్ లో పాల్గొన్నా కొన్ని జ్ఞాపకాలు ఉండిపోతాయని, వనపర్తి జిల్లా నుండి అందరూ తీపి జ్ఞాపకాలతో వెళ్లాలని ఆకాంక్షించారు. ఇక్కడి వంటకాలు చాలా బాగుంటాయని అదేవిధంగా చూడవలసిన ప్రాంతాలు సైతం ఉన్నాయని తెలియజేశారు. క్రీడాకారులు ఆటలు ఆడేటప్పుడు వారి మొహంలో ఒక చైతన్యం, ఉత్తేజం ఉంటుందని అది జీవితంలో ఒక చుక్కాని వలె పని చేస్తుందని తెలిపారు. భారత దేశంలో సైతం పేరుగాంచిన గొప్ప ఫుట్ బాల్ క్రీడాకారులు ఉన్నారని అందులో సునీల్ చత్రి ఒకరని తెలిపారు. అతన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కరుణశ్రీ, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, వైస్ చైర్మన్ కర్రేస్వామి, జిల్లా క్రీడా శాఖల అధికారి సుధీర్ రెడ్డి, తహశీల్దార్ లక్ష్మి, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి, ఎండి. అప్సర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# చలానా మేళతో.. కోట్లకు కోట్లు పొంగి పొర్లుతోన్న ఖజానా

హైదరాబాద్ : కొండలా పేరుకు పోయిన ట్రాఫిక్ చలానాల్ని క్లియర్ చేసేందుకు మెసేజ్ ల మీద మేసేజ్ లు పంపినా స్పందించని తెలంగాణ ప్రజలు.. ఇప్పుడు మాత్రం ఒకే ఒక్క ప్రకటనతో.. ఉరుకులుపరుగులు తీస్తున్నట్లుగా తమకున్న పెండింగ్ చలానాల్ని పూర్తి చేస్తున్న వైనం చూస్తే.. ఆశ్చర్యంతో అవాక్కు అవ్వాల్సిందే. ట్రాఫిక్ ఉల్లంఘనలకు ఎడాపెడా విధించే చలానాల్ని విధించటం ఒక ఉద్యమంగా ట్రాఫిక్ పోలీసులు వేసేవారు. నెలావారీ టార్గెట్లు విధించి మరీ వేసిన చలానాలు మొత్తంగా కోట్లాది చలానాలుగా పేరకుపోయాయే కానీ.. వాటికి విధించిన ఫైన్లు మాత్రం వసూలు కాని పరిస్థితి. ఇలాంటి వేళ.. కోట్లాది చలానాలను క్లియర్ చేయటంతో పాటు.. కేసుల్ని ఒక కొలిక్కి తీసుకురావటం.. ఖజానాకు భారీగా ఆదాయాన్ని సమకూర్చేందుకు వీలుగా తెలంగాణ రాష్ట్ర పోలీసులు వినూత్న పథకాన్ని తెర మీదకు తీసుకొచ్చారు. ట్రాఫిక్ చలానాల్ని క్లియర్ చేసేందుకు వీలుగా.. డిస్కౌంట్ మేళాను షురూ చేశారు. ఇందులో భాగంగా టూ వీలర్ మీద ఉన్న చలానా మొత్తంలో కేవలం 25 శాతం చెల్లిస్తే చాలు.. మిగిలిన 75 శాతం రాయితీగా ఇవ్వనున్నట్లుగా ప్రకటించారు. దీనికి సంబంధించిన సాఫ్ట్ వేర్ ను సిద్ధం చేసి.. ఈ నెల ఒకటి నుంచి ఈ మేళాను షురూ చేశారు. ఈ మేళాకు ఆశించిన దాని కంటే ఎక్కువ స్పందన



లభిస్తోంది. తొలి మూడు రోజుల్లో ఏకంగా 40 లక్షల చలానాలు క్లియర్ అయ్యాయి. ఇందుకుగాను తెలంగాణ రాష్ట్ర ఖజానాకు ఏకంగా రూ.40 కోట్ల ఆదాయం జమ కావటం గమనార్హం. పెండింగ్ లో ఉన్న చలనాలకు కేవలం నెల రోజుల కాల పరిమితితో డిస్కౌంట్ మేళాను నిర్వహించటం.. ఇందుకు మార్చి 31 చివరి తేదీగా నిర్ణయించటంతో.. చలానాల్ని చెల్లించేందుకు ఆన్ లైన్ లో క్యూ కడుతున్నారు. ఈ డిస్కౌంట్ మేళా షురూ అయిన మొదటి రోజున శివరాత్రి పర్వదినం అయినప్పటికీ ఏకంగా రూ.9 కోట్ల మేర ఆదాయం ఖజానాకు వచ్చింది చేరింది. రెండో రోజున దాదాపు రూ.15కోట్ల మేర ఆదాయం వచ్చింది. ముచ్చటగా మూడో రోజున.. రూ.16 కోట్ల ఆదాయం వచ్చినట్లుగా తెలుస్తోంది. అంటే.. కేవలం మూడు రోజుల వ్యవధిలో పెండింగ్ చలానాలు క్లియర్ చేసుకున్న వాహనదారుల పుణ్యమా అని..తెలంగాణ రాష్ట్ర బొక్కసంలో రూ.40 కోట్లు జమ కావటం విశేషం. మరో 28 రోజుల పాటు చలానాలు చెల్లించేందుకు అవకాశం ఉన్నప్పటికీ.. వీలైనంత త్వరగా తమకున్న పెండింగ్ చలానాలు క్లియర్ చేయటం మీద వాహనదారులు ప్రత్యేక ఆసక్తిని ప్రదర్శించటం గమనార్హం.కరోనా నేపథ్యంలో పెండింగ్ చలానాల క్లియరెన్సు నిర్ణయాన్ని తీసుకున్నట్లు చెబుతున్నారు. ఈ చలానా మేళాకు ఒక సెకనులో గరిష్ఠంగా 45 వేల హిట్లు వచ్చాయని.. నిమిషానికి 700 చలానాలు చెల్లింపులు జరిగినట్లుగా పోలీసులు చెబుతున్నారు. భారీగా పెరిగిన రద్దీని తట్టుకునేలా వెబ్ సైట్ సర్వర్ సామర్థ్యాన్ని పెంచామని.. నిమిషానికి వెయ్యి చలానాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి యథావిధిగా పాత పద్ధతిలోనే జరిమానాలు విధిస్తామని.. ఈసారి చలానాలు చెల్లించకుంటే రాయితీ కల్పిస్తారన్న ఆలోచన వద్దని.. ఈసారి ఉల్లంఘునలపై చట్టప్రకారం చర్యలు ఖాయమని తెలంగాణ పోలీసులు స్పష్టం చేస్తున్నారు. తాజాగా వసూలు అవుతున్న వసూళ్ల తీరు చూస్తే.. రికార్డు స్థాయిలో ఆదాయం ఖజానాకు చేరే అవకాశం ఉందన్న మాట వినిపిస్తోంది.

# బాల్య వివాహం చట్టరీత్యా నేరం ఎస్ఐ సాంబమూర్తి

రామడుగు: రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సర్పంచ్ చిలుముల రజిత ప్రభాకర్ ఆధ్వర్యంలో బాల్య వివాహం నిర్మూలన, అక్షరాస్యత పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామడుగు ఎస్ఐ సాంబమూర్తి హాజరై అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్,జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్ఐ సాంబమూర్తి మాట్లాడుతూ ఆడ పిల్లలకి చిన్న వయసులోనే వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. చిన్న వయసులోనే తల్లి కావడంతో పుట్టబోయే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఎదగరని పేర్కొన్నారు. పెళ్లీడు వచ్చేవరకు ఆడపిల్లలను చదివించాలి అన్నారు. అనంతరం టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కలిగేటి లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అప్పుడే పుట్టిన ఆడ శిశువు నుంచి పెళ్లీడు వచ్చి పెళ్లి చేసే అంత వరకూ అనేక రకాలుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. అనంతరం గ్రామీణ బ్యాంక్ నోడల్ అధికారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నేడు దేశం డిజిటల్ ఇండియా గా మారిందన్నారు. సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్ అనిల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ కోటేషనీ ఉప సర్పంచ్ ముచ్చింతల నరేందర్ రెడ్డి, విలేజ్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ చిలుముల ప్రభాకర్, ఎంపీటీసీ కనకయ్య వార్డు సభ్యులు, కార్యదర్శి త్రిదండి శ్రీనివాస్, వివో సుజాత,కృష్ణవేణి, అంగన్వాడి టీచర్ సరోజన,మోహన, ఏఎన్ఎం బండారి తార, ఆశ వర్కర్ మంగా, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ వివాదంలో మంచు ఫ్యామిలీ

తిరుపతి, : మంచు మోహన్ బాబు ఫ్యామిలీ భూ వివాదంలో చిక్కుకుంది. ఆయన తన సొంత మండలం చిత్తూరు జిల్లా చంద్రగిరిలో ప్రభుత్వానికి చెందిన భూముల్ని తమపై రాయించుకున్నారని ఆన్ లైన్ చేయించుకున్నారని తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. మోహన్ బాబు పేరుపై రెండున్నర ఎకరాలు, ఆయన పెద్ద కుమారుడు విష్ణుపై దాదాపుగా మరో రెండెకరాల స్థలం ప్రభుత్వం ఇచ్చినట్లుగా ఆన్ లైన్‌లో నమోదయింది. ఈ వివరాలు ఈ సేవ నుంచి బయటకు వచ్చాయి. ఇందులో ఆయనకు ప్రభుత్వం డి పట్టా ద్వారా ఇచ్చిందని తెలుపుతూ ఉంది. 2015లో ఇలా కేటాయించినట్లుగా రికార్డులలో ఉంది. డీ పట్టాలంటే ప్రభుత్వం పేదలకు ఇళ్లు నిర్మించుకోమని.. లేదా పొలం సాగు చేసుకోమని ఇచ్చే పట్టారు. సాధారణంగా బడుగు, బలహీనవర్గాలకు ఆదాయ వనరులు లేని వారికి ఇస్తారు. వీటిని అసైన్డ్ ల్యాండ్స్ అని కూడా అనొచ్చు. ఈ భూముల్ని మోహన్ బాబు ఫ్యామిలీకి ఎలా ఇచ్చారు ? ఏ ప్రాతిపదికన ఇచ్చారు ? అన్నదానిపై స్పష్టత లేదు. ప్రభుత్వం ఏమైనా ఉత్తర్వులు ఇచ్చిందా లేకపోతే సొంతంగా అధికారులతో లాబీయింగ్ చేసుకుని ఆ భూమిని మోహన్ బాబు ఫ్యామిలీ సొంతం చేసుకుందా అన్నది తేలాల్సి ఉంది. మోహన్ బాబు కుటుంబం ఈ ఆరోపణలపై ఇంత వరకూ స్పందించలేదు. కానీ ఇది తీవ్రమైన విషయంగా మారే అవకాశం ఉంది.

ఆ భూమి మోహన్ బాబు, ఆయన కుమారుడిపై మారడం అనేది ఎవరి పని అనేది తేలేది క్రిమినల్ కేసులు పెట్టే అవకాశం ఉంది. ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు ఇచ్చి ఉంటే మరింత రాజకీయ వివాదం అవుతుంది. ప్రభుత్వానికి తెలియకుండా అధికారులతో కుమ్మక్కయి ఆ భూమికి పత్రాలు సృష్టించుకుని ఉంటే మాత్రం మోహన్ బాబు ఫ్యామిలీ తీవ్ర ఇక్కట్లలో పడినట్లే అనుకోవాలి. అయితే ఎవరూ చేయకుండా ఈ భూముల పేర్లు మోహన్ బాబు ఆయన కుటుంబసభ్యుల పేర్లపైకి మారే అవకాశమే లేదు. ఇది ప్రభుత్వ భూములు కాబట్టి ఈ విషయాన్ని ఇవాళ కాకపోతే రేపైనా ప్రభుత్వాలు విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చాల్సి ఉంటుంది. దీనిపై మోహన్ బాబు ఫ్యామిలీ స్పందించి వివరణ ఇస్తే అనవసర ప్రచారాలకు తెరపడే అవకాశం ఉంది.

# వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు ఇక స్వస్తి

**ఉద్యోగులకు ఆఫీసలు నుంచి మెయిళ్లు**
**గూగుల్ కూడా తన ఉద్యోగులకు సందేశాలు**
**ఏప్రిల్ నాలుగు నుంచి ఇక హాజరు తప్పనిసరి**

న్యూఢిల్లీ: కరోనా వ్యాప్తి నివారణ చర్యలో భాగంగా అనేక సంస్థలు.. తమ ఉద్యోగులకు విధులను ఇంటినుంచి నిర్వహించే అవకాశం కల్పించింది. అయితే గత కొన్ని రోజులుగా కరోనా వైరస్ వ్యాప్తి నెమ్మదించింది. అంతేకాదు.. వ్యాక్సినేషన్ కార్యక్రమం కూడా దాదాపు పూర్తి అయింది. దీంతో చాలా సంస్థలు మళ్ళీ తమ ఉద్యోగులను తిరిగి ఆఫీసుకు రావాలని ఆదేశిస్తున్నాయి. తాజాగా సెర్చింజన్ దిగ్గజ సంస్థ గూగుల్ కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాకు చెందిన తమ ఉద్యోగులను ఏప్రిల్ 4 నుంచి ఆఫీసులకు రావాలిందిగా కోరింది. వాలంటరీ వర్క్ ఫ్రం హోం ఆప్షన్‌కు దిగ్గజ సెర్చింజన్ సంస్థ స్వస్తి పలికింది. ఈ మేరకు తమ సంస్థకు చెందిన ఉద్యోగులకు మెయిల్స్ పంపిస్తున్నారు.. ఇదే విషయంపై గూగుల్ వైఎస్ ప్రెసిడెంట్ జాన్ కేసీ స్పందిస్తూ.. బే ఏరియా సహా పలు అమెరికన్ లోని అనేక ప్రాంతాల ఉద్యోగులను ఏప్రిల్ 4 నుంచి ఆఫీసుకు రమ్మనమని చెప్పినట్లు పేర్కొన్నారు. అంతేకాదు గతరెండు సంవత్సరాలుగా తమ ఉద్యోగుల్లో ఎక్కువమంది ఇంటినుంచి విధులను నిర్వర్తిస్తున్నారని.. అయితే కరోనా క్రమంగా



తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో బే ఏరియా సహా పలు లొకేషన్స్‌లో తమ ఎంప్లాయిస్ ను హైబ్రిడ్ వర్క్ వీక్ పద్ధతిలోఆఫీసులకు రప్పిస్తామని చెప్పారు. అయితే ఆఫీసుకు వచ్చే ఉద్యోగులకు కొన్ని సూచనలు కూడా చేశారు. విధులకు వచ్చే ఉద్యోగులు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని.. వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా కరోనా నిబంధనలు పాటించాలని డేవిడ్ రాడ్‌క్లిఫ్ ఉద్యోగులకు పంపిన మెయిల్ లో స్పష్టం చేశారు. అంతేకాదు తమ సంస్థలోని ఫిట్‌నెస్ సెంటర్లు, షటిల్ సర్వీసులు, పాంట్రీలు వంటి ప్రదేశాలను కూడా తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. అయితే ప్రస్తుతం అమెరికాకు చెందిన గూగుల్ ఉద్యోగులకు మాత్రమే వర్క్ ఫ్రమ్ హోమ్ నిబంధనలు క్యాన్సిల్ చేస్తున్నామని.. చెప్పారు.

# పవన్ సంచలన నిర్ణయం తీసుకుంటారా.. ?



**అమరావతి:** ఏపీలో వైసీపీ టీడీపీ తరువాత జనసేన మీదనే అందరి చూపు ఉంది. ఇంకా చెప్పాలంటే పై రెండు పార్టీలను చూసేసిన సినిమాలుగా ఏపీ జనాలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏపీలో రాజకీయ శూన్యత అయితే బాగా ఉంది అని అంటున్నారు. ఎవరో ఒకరు ముందుకు వచ్చి గట్టిగా నిలబడితే వరమాల వేయడానికి జనాలు ఎదురుచూస్తున్నారు. అలాంటి బంపర్ ఆఫర్ అయితే ఏపీ పాలిటిక్స్ లో ఉంది. అయితే ఏపీలో ఇపుడు టీడీపీ హడావుడి మాత్రమే కనిపిస్తోంది. రాజకీయ క్షేత్రంలో పవన్ పెద్దగా కనిపించడంలేదు. ఆయన అడపా దడపా వచ్చి మీటింగ్స్ పెట్టి వెళ్తున్నారు. పవన్ ఇపుడు సినిమాల్లో ఫుల్ బిజీగా ఉన్నారు. అయితే రాజకీయాలు అంటేనే నిరంతర ప్రయాణం. ఎక్కడా ఆగేందుకు టైమ్ అసలు ఉండదు. కానీ పవన్ మాత్రం సినిమాలను వరసబెట్టి చేసుకుంటూ వెళ్తున్నారు. లేటెస్ట్ హిట్ భీమ్లా నాయక్ ఇచ్చిన హుషార్ తో ఆయన మరిన్ని కమిట్మెంట్స్ కూడా పెట్టుకుంటున్నారు అని టాక్ అయితే ఉంది. సరే సినిమాలు పవన్ కి జీవనాధారం. అందులో తప్పు లేదు ఇపుడున్న రాజకీయ నాయకులలో వ్యాపారాలు చేసుకునే వారున్నారు. పవన్ సినిమాల ద్వారానే ఆర్జన కాబట్టి అలా చేసుకోవాల్సిందే. కానీ మరీ అందులోనే మునిగిపోతే బంగారం లాంటి అవకాశాలు ఏపీలో పోతాయేమో అన్న చింత అయితే క్యాడర్ లో ఉంది. అలాగే రాజకీయ పరిశీలకులలో కూడా ఉంది. నిజానికి పవన్ పొలిటికల్ గా రీ సౌండ్ చేయడానికి ఇదే సరైన సమయం అంటున్నారు. మరికొద్ది నెలలలో ఏపీలో వైసీపీ సర్కార్ మూడేళ్ళ పాలన పూర్తి చేసుకోబోతోంది. ఇప్పటికే ప్రభుత్వం పట్ల జనాల్లో వ్యతిరేకత ఎంతో కొంత వచ్చింది. దాన్ని పట్టుకుని ముందుకు దూకితే రానున్న రోజుల్లో ఇది ఇంకా పెరిగితే జనసేన లాంటి పార్టీలకే అడ్వాంటేజ్ గా మారుతుంది. దాంతో పవన్ కార్యక్షేత్రంలో ఉండాలన్న డిమాండ్ అయితే వస్తోంది. ఏపీలో వరసబెట్టి పాలనా వైఫల్యాలు కనిపిస్తున్నాయి. ఇక రెండేళ్ళుగా శేష ప్రశ్నగా మిగిలిన అమరావతి విషయంలో హైకోర్టు తుది తీర్పు చెప్పి వివాదాన్ని పరిష్కరించింది. దాంతో అమరావతి ఇష్యూలో వైసీపీ అతి పెద్ద ఫెయిల్యూర్ ని ఎదుర్కొంటోంది. అలాగే వైసీపీ ఏలుబడిలో అభివృద్ధి లేదన్న మాట కూడా ఉంది. మొత్తానికి చూస్తే కొత్త పార్టీగా జనాల ముందు సరికొత్త ఆలోచనలతో వస్తే పవన్ జనసేనకు జెండా పట్టే వారు పెద్ద ఎత్తున ఉంటారు మరి ఈ నెల 14న జనసేన ఆవిర్భావ సభ ఉంది. ఆ సభలో అనేక సంచలన నిర్ణయాలు పవన్ ప్రకటిస్తారు అంటున్నారు. అందులో భాగంగా ఆయన సినిమాలను తగ్గించుకుని తొందరలోనే జనాల్లోకి వస్తారు అన్న మాట కూడా వినిపిస్తుంది. అదే జరిగితే అధికార వైసీపీకి అది పెద్ద సవాల్ గా మారుతుంది అంటున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# మరుగుదొడ్ల నిర్వహణ.. వివాదం

గుంటూరు, : గుంటూరులో మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహించే ప్రజా మరుగుదొడ్ల వద్ద రుసుం వసూలుకు వార్డు సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులను నియమిస్తూ మున్సిపల్ అదనపు కమిషనర్ నిరంజన్‌రెడ్డి జారీ చేసిన సర్క్యులర్ ఉద్యోగ వర్గాల్లో కలకలం రేపింది. గుంటూరులోని ఐదుచోట్ల ఉన్న మరుగుదొడ్ల నిర్వహణకు గతంలో ఉన్న కాంట్రాక్టు సంస్థ గడువు తీరడంతో మళ్లీ టెండర్లు పిలిచేందుకు న్యాయపరమైన చిక్కులు ఉండడం వల్ల నేరుగా సచివాలయాల ఉద్యోగులను మూడు సిప్టులుగా ఇక్కడ పనిచేయాలని అదనపు కమిషనర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఫిబ్రవరి 28 నుంచి తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకూ ఈ విధులు నిర్వహించాలని ఆదేశించారు. రుసుం వసూలుపై పర్యవేక్షణ బాధ్యతలను మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు కేటాయించారు. గుంటూరులోని గాంధీ పార్కు, బండ్ల బజారు, కృష్ణాపిక్చర్ ప్యాలెస్, ఎన్‌టిఆర్ బస్టాండ్, కొల్లి శారదా మార్కెట్ తదితర ప్రదేశాల్లో ఉన్న మరుగుదొడ్లకు ఒక్కో చోట ముగ్గురు వార్డు కార్యదర్శులను నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. వీరి విధులను పర్యవేక్షించేందుకుఆయా ప్రాంతాల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను పర్యవేక్షకులుగా నియమించారు. అంతేగాక ఒక్కో వార్డు కార్యదర్శి ఎంత రుసుము వసూలు చేయాలో లక్ష్యం కూడా నిర్దేశించారు. గాంధీ పార్కు వద్ద రోజుకు రూ.ఐదు వేలు, బండ్ల బజారులో రోజుకురూ.300, కృష్ణాపిక్చర్ ప్యాలెస్ వద్ద రోజుకురూ.400, ఎన్‌టిఆర్ బస్టాండ్ వద్ద రోజుకురూ.1,000, కొల్లి శారదామార్కెట్ వద్ద రూ.2000 వసూలు చేయాలని నిర్దేశించారు. ఈ ఉత్తర్వులపై సచివాలయ ఉద్యోగులు భగ్గుమంటున్నారు. ఈ అంశం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో మంగళవారం సాయంత్రం అదనపు కమిషనర్ నిరంజన్ రెడ్డి వివరణ ఇచ్చారు. రుసుము వసూలు బాధ్యత పారిశుధ్య కార్మికులదని, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శి పర్యవేక్షణ చేయాలని సూచించామని పేర్కొన్నారు. దీనిపై మళ్లీ మరో సర్క్యులర్ ఇస్తామని తెలిపారు. ఉన్నత చదువులు చదివి పరీక్షలు రాసి ఉద్యోగాలు పొందిన వారిని ప్రభుత్వం ఇలాగేనా చూసేది అని సచివాలయాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకమ్మరావు ప్రశ్నించారు. అధికారులు సచివాలయ ఉద్యోగులను చాలా చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# రష్యా శాటిలైట్ పై భారత్ పతాకం

న్యూఢిల్లీ, : ఉక్రెయిన్ పై రష్యా దాడి తర్వాత అంతరిక్ష పరిశ్రమ కూడా గందరగోళంలో పడింది. రష్యా శాటిలైట్ లాంచింగ్ రాకెట్ నుంచి కొన్ని దేశాల జెండాలను తొలగించింది. ఈ మొత్తం విషయానికి సంబంధించిన వీడియోను రష్యన్ స్పేస్ ఏజెన్సీఅధిపతి డిమిత్రి రోగోజిన్ షేర్ చేశారు. ఈ వీడియోను పంచుకుంటూ, "బైకోనూర్‌లోని మా బృందం కొన్ని దేశాల జెండాలు లేకుండా మా రాకెట్ మెరుగ్గా ఉంటుందని నిర్ణయించుకుంది" అని రాశారు. రాకెట్‌పై భారత జెండాను అమర్చగా, అమెరికా, జపాన్, యూకే దేశాల జెండాలను తొలగిస్తున్నట్లు వీడియోలో కనిపించింది. ఈ జెండాలు కజకిస్తాన్‌లోని బైకోనూర్‌లోని రష్యన్ లాంచ్ ప్యాడ్ నుండి రష్యన్ స్పేస్ రాకెట్ నుంచి తొలగించారు.రోస్కోస్మోస్ అతిపెద్ద రష్యన్ అంతరిక్ష సంస్థ. భారతదేశానికి చెందిన ఇస్రో తన రాకెట్‌తో ప్రపంచం నలుమూలల నుండి ఉపగ్రహాలను ప్రయోగించినట్లే, రోస్కోస్మోస్ కూడా చేస్తుంది. రోస్కోస్మోస్ తన రాకెట్ నుండి మార్చి 4న మూడు డజన్ల ఇంటర్నెట్ ఉపగ్రహాలను ప్రయోగించనుంది. కానీ ఇప్పుడు రష్యా ఏజెన్సీ ఇందుకు నిరాకరించింది. శుక్రవారం మార్చి 4 ప్రణాళిక ప్రకారం మూడు డజన్ల వన్‌వెబ్ ఇంటర్నెట్ ఉపగ్రహాలను ప్రయోగించబోమని తెలిపింది. ప్రత్యేకించి కంపెనీ కొత్త డిమాండ్లను తీర్చే వరకు ఈ నిషేధం ఉంటుందని రష్యన్ అంతరిక్ష సంస్థ పేర్కొంది. ఇంటర్నెట్ అనేది బ్రిటీష్ ప్రభుత్వానికి పాక్షికంగా స్వంతమైన కమ్యూనికేషన్ ఉపగ్రహ సంస్థ. వన్‌వెబ్ శుక్రవారం రష్యా సోయుజ్ రాకెట్‌లో 36 ఉపగ్రహాలను ప్రయోగించాలని భావించింది. కానీ లాంచ్ జరగదని రోస్కోస్మోస్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ఉపగ్రహాలను రాకెట్ ప్రయోగిస్తున్న వీడియో ఇది. ఇందులో కొన్ని దేశాల జెండాలను తొలగిస్తున్నట్లు చూపిస్తున్నారు.వాస్తవానికి, ఉక్రెయిన్ దాడికి అమెరికా దాని మిత్రదేశాలు రష్యా ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా చేసుకున్నందున రష్యా కూడా ఈ దేశాలపై కోపంగా ఉంది. రష్యా విమానాలకు అమెరికా తన గగనతలాన్ని మూసివేసింది. అమెరికా అధ్యక్షులు జో బిడెన్ ఉక్రెయిన్‌కు బిలియన్ డాలర్లు ప్రకటించారు. రష్యాలో, ఒక వైపు ఉక్రెయిన్ దాడికి వ్యతిరేకంగా నిరసన, మరోవైపు బ్యాంకు శాఖల వెలుపల పొడవైన లైన్లు ఉన్నాయి. అమెరికాతో పాటు యూరోపియన్ యూనియన్ కూడా పుతిన్‌పై ఆర్థిక ఆంక్షలు విధించింది. బీమా విషయంలో బ్రిటన్ తన నిబంధనలను కఠినతరం చేసింది. రష్యా అంతరిక్ష పరిశ్రమలోని కంపెనీలకు బ్రిటన్‌లో బీమా ఉండదని బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ అన్నారు

# కొత్త నిబంధనాలతో ఉపాధి హామీ

శ్రీకాకుళం, : పాధి హామీలో కొత్త నిబంధనలు కూలీలకు తలనొప్పిగా మారాయి. గ్రూపుల ఏర్పాటులో జాప్యం కారణంగా పూర్తిస్థాయిలో పనులు కల్పిస్తారో, లేదో అన్న సందేహం తలెత్తుతోంది. ఉపాధి నిధుల వినియోగంలో రాష్ట్ర ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసు (టిసిఎస్) సాఫ్ట్‌వేర్ స్థానంలో నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ సాఫ్ట్‌వేర్ కేంద్రంగా అమల్లోకి తెచ్చింది. దీంతోపాటు మరికొన్ని నిబంధనలు తీసుకొచ్చింది. దాని ప్రకారం పనులు కల్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో 38 మండలాల పరిధిలో 1096 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 6.24 లక్షల జాబ్‌కార్డులు ఉన్నాయి. 44,400 గ్రూపుల ద్వారా 1.92 కోట్ల మందికి ఉపాధి కల్పించే వారు. ఈ ఏడాది 2.48 కోట్ల మందికి పని కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించారు. గతంలో సుమారు 20 మంది సభ్యులు ఒక్కో గ్రూపులో ఉండేవారు. వారికి ఒక మేట్ ఉండగా, గ్రూపు సభ్యులతో కలిసి పనులు చేసేవారు. నూతన నిబంధనల ప్రకారం పాత గ్రూపులను రద్దు చేసి కొత్తవి ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ గ్రూపులకు మహిళలను మేట్లుగా నియమిస్తారు. గ్రూపు సభ్యులతో కలిసి మేట్‌లు ఎటువంటి పనులు చేయకుండా గ్రూపు సభ్యుల హాజరు తదితర అంశాలను పర్యవేక్షిస్తూ మొబైల్ ద్వారా మేట్లు అందించాల్సి ఉంటుంది. వీరికి వేతనాన్నీ ఇవ్వనున్నారు.సుమారు 80 నుంచి 120 మంది కూలీలతో ఒక గ్రూపు ఏర్పాటు చేయాల్సి ఉంది. కనీసం ఏడో తరగతి ఉత్తీర్ణత సా



ధించిన మహిళను ఒక్కో గ్రూపునకు మేట్‌గా నియమించే ప్రక్రియ సాగుతోంది. ఇది పూర్తయిన తర్వాత కూలీలకు పూర్తిస్థాయిలో అధికారికంగా పనులు కల్పించాల్సి ఉంది. అయితే ఇక్కడే అసలు సమస్య ఎదురవుతోంది. గ్రూపుల ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో పూర్తిస్థాయిలో పనులు కల్పించలేని పరిస్థితి నెలకొంది. గత నెల 18వ తేదీ వరకు జిల్లాలో మూడు వేల గ్రూపులు మాత్రమే ఏర్పడ్డాయి. మిగిలిన గ్రూపులు పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రక్రియ జిల్లాలో వేగవంతం కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మండలాల్లో గ్రూపుల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసి, పనుల కల్పనపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సి ఉంది. కొత్త నిబంధనల ప్రకారం గ్రూపులు ఏర్పాటు చేస్తున్నామని అధికారులు చెప్తున్నారు. ప్రతిఒక్కరికీ పని కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఉపాధి హామీ అధికారులు చెప్తున్నారు.

# చైనా, పాక్‌ల నుంచి భారత్ భద్రతకు ముప్పు : అమెరికన్ ఇంటెలిజెన్స్



న్యూఢిల్లీ : పాకిస్థాన్, చైనాలతో భారత దేశ సంబంధాల్లో ఇబ్బందులు కొనసాగే అవకాశం ఉందని అమెరికన్ నేషనల్ ఇంటెలిజెన్స్అంచనా వేసింది. 2020లో గాల్వన్‌లో జరిగిన ఘర్షణ పరిస్థితులు కొనసాగుతాయని, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థలు కశ్మీరులో హింసాత్మక చర్యలకు పాల్పడితే, పాక్‌పై భారత దేశం ప్రతీకార చర్యలకు దిగే అవకాశం ఉందని అంచనా వేసింది. వార్షిక ముప్పు అంచనా నివేదికలో అమెరికన్ నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ ఈ వివరాలను వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పాకిస్థాన్ చైనా , భారత దేశంమధ్య ఘర్షణలు జరిగే అవకాశం ఉందని, అటువంటి పరిస్థితుల్లో అమెరికా తక్షణమే దృష్టి సారించవలసిన అవసరం ఏర్పడవచ్చునని ఈ నివేదిక పేర్కొంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేటి కాలపు యుద్ధ లక్షణాలను నిర్వచించే యుద్ధమని చెప్తూ, అంతర్జాతీయ నిబంధనలను మార్చడం, పొరుగు దేశాలను బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతూ, నిబంధనల ఆధారిత ప్రపంచ పరిస్థితులను మార్చే సామర్థ్యం చైనాకు ఉందని తెలిపింది. వివాదాస్పద సరిహద్దుల వెంబడి భారత్, చైనా తమ తమ సైన్యాలను పెద్ద ఎత్తున మోహరించిన విషయాన్ని ఈ నివేదిక ప్రస్తావించింది. అణ్వాయుధ సామర్థ్యంగల ఇరు దేశాల మధ్య ఘర్షణ జరిగే ప్రమాదం ఎక్కువగా ఉందని తెలిపింది. దీనివల్ల అమెరికన్లకు, అమెరికా ప్రయోజనాలకు ప్రత్యక్ష ముప్పు ఉండే అవకాశం ఉందని, ఫలితంగా అమెరికా జోక్యం అవసరమవుతుందని పేర్కొంది. ఉగ్రవాదులకు మద్దతివ్వడంలో పాకిస్థాన్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని, పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సైనిక బల ప్రయోగానికి దిగే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించింది. పాక్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్రవాద సంస్థలు కశ్మీరులో అశాంతిని, హింసను సృష్టించినాబీ భారత దేశంలో ఉగ్రవాద దాడి జరిగినా మోదీ ప్రభుత్వం పాకిస్థాన్‌పై విరుచుకుపడే అవకాశం ఉందని పేర్కొంది.

# చిత్తూరు త్వరలో బుల్లెట్ ట్రైన్స్

తిరుపతి, : జపాన్, జర్మనీ దేశాల్లో కనిపించే జెట్ స్పీడ్ బుల్లెట్ రైళ్లను త్వరలోనే జిల్లాలోనూ చూడబోతున్నాం. గంటకు 350 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లడం బుల్లెట్ ట్రైన్ ప్రత్యేకత. ఇప్పటి వరకు దేశంలోనే అత్యంత వేగంగా నడిచే శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైలులో చెన్నై నుంచి 320 కిలోమీటర్ల దూరంలోని బెంగళూరుకు ప్రయాణించాలంటే గంటకు 70 కి.మీ సగటున దాదాపు ఐదు గంటల సమయం పట్టేది. ఇప్పుడు బుల్లెట్ ట్రైన్ ద్వారా అయితే ఈ రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం కేవలం రెండు గంటలే. ఇప్పటికే దేశంలో ముంబై?అహ్మదాబాద్, ఢిల్లీ?వారణాసితో పాటు మరో మూడు మార్గాల్లో బుల్లెట్ ట్రైన్ కారిడార్లున్నాయి. ఆరో మార్గంగా చెన్నై?మైసూర్ కారిడార్‌ను జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించనున్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం 2018లోనే జర్మన్ ప్రభుత్వంతో సంప్రదింపులు చేసింది. 2020 జూన్‌లో చెన్నై?మైసూర్ రైల్వే కారిడార్ నిర్మాణానికి చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ప్రస్తుతం జిల్లాలోని పలమనేరు నియోజకవర్గం నుంచి తమిళనాడు సరిహద్దు వరకు ప్రాథమిక సర్వేతోపాటు బెంచిమార్క్‌ల నిర్మాణం శరవేగంగా సాగుతోంది. కేంద్ర రైల్వేశాఖ ఎన్‌హెచ్‌ఆర్‌ఆర్‌సీఎల్ (నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్)ద్వారా చెన్నై?మైసూరు బుల్లెట్ ట్రైన్ పనులు చేపడుతోంది. 2019లోనే ఇందుకు సంబందించి డీపీఆర్ (డీటైల్ ప్రాజెక్టు రిపోర్ట్) సిద్ధం చేసింది. ఈ మార్గానికి సంబంధించిన ఇప్పటికే టెండర్ల పక్రియను సైతం పూర్తి చేసింది. అందులో భాగంగా సర్వే పనులను ఇంజినీరింగ్ మాగ్నిట్యూడ్ కంపెనీ దక్కించుకుంది. ట్రాఫిక్‌కు సంబంధించిన పనులను వీకే ఇంజనీర్స్‌కంపెనీ, జనరల్ అలైన్‌మెం ట్ డ్రాయింగ్స్‌ను ట్రాన్స్‌లింక్ కంపెనీ, ఫైనల్ అలైన్‌మెంట్‌ను ఆర్వీ అసోసియేట్స్, ఓవర్‌హెడ్, అండర్‌గ్రౌండ్ పనులను సుబుది టెక్నాలజీస్ కంపెనీ చేపడుతోంది. ఆర్‌ఏపీ (రీసెటిల్‌మెంట్ యాక్షన్‌ప్లాన్)ని ఓవర్‌సీస్ మిన్?టెక్ కన్సల్టెంట్స్, ఎన్విరాల్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ రిపోర్ట్‌ను మరో కంపెనీ చేపట్టనున్నట్టు ప్రస్తుతం ఇక్కడ పనులు చేస్తున్న కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. చెన్నై నుంచి మైసూరు మార్గంలో కేవలం తొమ్మిది స్టాపింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. తమిళనాడులో చెన్నై, పూనమల్లై, అరక్కోణం, కర్ణాటకలో బంగారు పేట, బెంగళూరు, చెన్నపట్న, మండ్య, మైసూరు, జిల్లాలో కేవలం చిత్తూరులో మాత్రమే బుల్లెట్ రైళ్లు ఆగనున్నాయి. కారిడార్‌కు సమీపంలోనే చెన్నై?బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌హైవే ఉండేలా మార్గంలో అలైన్‌మెంట్ చేశారు. ఈ ప్రాజెక్టులో అండర్‌గ్రౌండ్ ( సొరంగమా ర్గం), ఎలివేషన్ వయాడక్ట్, ఓవర్‌హెడ్, ఫ్లైఓవర్ వంతెనలతో ట్రాక్ నిర్మాణం సాగనుంది.

# 'ఆదర్శ' విద్య వసతి మిథ్య!



సంగారెడ్డి :అక్షరాస్యత తక్కువగా ఉన్న మండలాల్లో ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేసింది. బాలికలకు వసతి కల్పించి, బాలురకు డే స్కాలర్ కింద బోధన చేయాలన్న లక్ష్యంతో వీటికి శ్రీకారం చుట్టారు. జిల్లాలో పది ఆదర్శ పాఠశాలలున్నాయి. రెండు చోట్ల మినహా మిగతా విద్యాలయాల్లో విద్యార్థినులకు వసతి గృహాలు అందుబాటులోకి రాలేదు. ఈ బడుల్లో చదవడానికి ఆరో తరగతిలో ప్రవేశానికి పరీక్ష నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తారు. ప్రవేశం పొందిన చాలా మంది విద్యార్థినులు దూర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగుస్తూ ఇబ్బంది పడుతున్నారు. జిల్లాలో 10 ఆదర్శ పాఠశాలలున్నాయి. వీటిలో రామచంద్రాపురం, మునిపల్లిలో మాత్రమే వసతి గృహాలు వినియోగంలోకి వచ్చాయి. ఈ పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతితో పాటు ఇంటర్మీడియట్ వరకు మొత్తం 3,695 మంది బాలికలు చదువుతున్నారు. వసతి సౌకర్యం లేకపోవడంతో దూర గ్రామాల నుంచి బాలికలు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బంది పడు తున్నారు. కొందరు ఆటోలను ఆశ్రయిస్తుండగా, మరికొందరు బస్సుల్లో వస్తున్నారు. 2022-23 విద్యా సంవత్సరం మరో నెలతో పూర్తికానుంది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికైనా అన్ని చోట్ల భవన నిర్మాణ పనులు పూర్తి చేసేలా అధికారులు చొరవ చూపితే.. విద్యార్థినుల కష్టాలు దూరమయ్యే అవకాశం ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర విద్య, మౌలిక సదుపాయాల సంస్థ ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాలల వసతి గృహాలు నిర్మిస్తున్నారు. 2012 సంవత్సరంలో ఒక్కో వసతి గృహానికి రూ.1.50 కోట్ల చొప్పున కేటాయించారు. ఆయా నిధులు పూర్తి స్థాయిలో విడుదల కాకపోవడం.. కొందరు గుత్తేదారులకు గిట్టుబాటు కాకపోవడంతో చాలా చోట్ల పనులు నత్తనడకన సాగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపమూ కారణమనే విమర్శలున్నాయి. అందోలు మండలం అక్సాన్‌పల్లి, రాయికోడ్, పుల్కల్ మండలం బస్వాపూర్‌లో వసతి గృహాలు నిర్మాణ దశలోనే ఉన్నాయి. జిన్నారం, నాగల్‌గిద్ద మండలం మోర్గిలో పనులు పూర్తయినా వినియోగంలోకి తీసుకురాలేదు. వట్‌పల్లి మండలం పోతుగబోగుడ శివారులో రంగులు వేసే పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి. హత్నూర మండలం గుండ్ల మాచనూరులోని ఆరేళ్ల కిందట నిర్మాణం పూర్తయినా ఇప్పటికీ వినియోగంలోకి రాలేదు.

# అమెరికాతో డ్రాగన్ కొత్తబాట




అమెరికా,చైనాల మధ్య సామరస్యం ఏర్పడితే ప్రపంచంలో ఇక ఎక్కడా ఏ సమస్యలూ ఉండవు. అయితే,రష్యా తన పూర్వ వైభవం కోసం ఏడాది పై నుంచి ఉక్రెయిన్‌పై సాగిస్తున్న దాడుల కారణంగా ప్రపంచ దేశాల ఆర్థిక పరిస్థితి బాగా దెబ్బతిన్నది. ముఖ్యంగా, రష్యా క్రూడ్‌పైనా,ఉక్రెయిన్ ఎరువులు,ఇతర సరఫరా లపైనా ఆధారపడిన దేశాలు ఎన్నో ఇబ్బం దులను ఎదు ర్కొంటున్నాయి. ఈ తరుణంలో అగ్రరాజ్యమైన అమెరికాతో చైనా సంబంధాలను మెరుగుపర్చుకోవాలని కోరుకోవడం స్వాగతించాల్సిన విషయమే. ఇరు దేశాల మధ్య కొన్ని విష యాల్లో ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ,అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలపట్ల సంబంధాల వృద్ధికి అవకాశాలు మెరుగవుతున్నాయని చైనా కొత్త విదేశాంగ మంత్రిగా ఇటీవల నియమితులైన క్విన్ గాంగ్ అన్నారు. ఆయన 2021 నుంచి 23 వరకూ అమెరికాలో చైనా రాయబారిగా పని చేశారు. ఈ వ్యవధిలో ఆయన మొత్తం 22 రాష్ట్రాల్లో పర్యటించినట్టు,అక్కడి ప్రజల ప్రేమాభిమానాలను స్వయంగా ,ప్రత్యక్షంగా చూసినట్టు గాంగ్ తెలిపారు. అమెరికా లోని పాఠశాలలు, విద్యా సంస్థల పనితీరును స్వయంగా పరిశీలించినట్టు ఆయన చెప్పారు. అమెరికా,చైనా అధ్యక్షులు ఇటీవల కలుసుకుని వాతావరణ మార్పుపైనా,ప్రపంచం ఎదుర్కొంటున్న పెక్కు సమస్యలపై చర్చిం చారనీ,వారి మధ్య సంపూర్ణ అవగాహన కుదిరిందని గాంగ్ తెలిపారు. సమస్యలను ఎదుర్కోవడంలో సారూప్యత ఉన్నప్పుడు,వాటి పరిష్కారానికి ఏకీకృత విధానాన్ని అనుసరించడం సాధ్యమేఅవుతుంది. అయితే,సమస్యలను పరిష్కరించుకోవాలన్న చిత్తశుద్ధి ,దృఢ దీక్ష అవసరం. అమెరికా అధ్యక్షునిగా రిపబ్లికన్ పార్టీ నాయకుడు డొనాల్డ్ ట్రంప్ ఉన్నప్పుడు చైనాతో నిత్యం ఘర్షణకు దిగుతూ ఉండేవారు. వాణిజ్య రంగంలో చైనా దాటుకుని పోతోందని ఆక్రోశం వ్యక్తం చేసేవారు. అసలు ట్రంప్ హయాంలోనే చైనాతో అమెరికా సంబంధాలు బాగా దెబ్బతిన్నాయి. అంతకుముందు మెరుగుగా లేకపోయినా, చెడిపోలేదు. వాణిజ్య రంగంలోనే కాకుండా ఐటి పరిశ్రమల రంగంలో కూడా చైనా వేగంగా అభివృద్ధిని సాధించింది. చైనాకి చెందిన ఐటి నిపుణులు అమెరికాలో ఉద్యోగాలు సంపాదించి, తమ రహస్యాలను రహస్యంగా చైనాకు చేరవేస్తున్నారంటూ అప్పట్లో ట్రంప్ ఆరోపించేవారు. ఇది పూర్తిగా అసత్యం కాకపోయినా,ఇరుదేశాల సంబంధాలపై పెద్దగా ప్రభావం చూపలేదు. చైనా తైవాన్‌ని తమ దేశంలో కలుపుకునేందుకు చాలా కాలంగా ప్రయత్నిస్తోంది. ఇందుకు అమెరికా అడ్డుపడటంతో ఇరుదేశాల మధ్య సంబం ధాల్లో ఉద్రిక్తతలు పెరిగాయి. అమెరికా చట్టసభల అధ్యక్షురాలు నాన్సీ పెలోసీ తైవాన్‌ని సందర్శించడం చైనాకు కంటగింపు అయింది. తైవాన్ చుట్టూ అమెరికా సైనిక విన్యాసాలను నిర్వహించింది. తైవాన్ తమ దేశంలో అంతర్భాగమంటూ పదే పదేప్రకటనలు చేయడం,వాటిని తైవాన్ ఖండించడం,తైవాన్‌కి అమెరికా అండగా నిలవడంతో అగ్రరాజ్యం, చైనాల మధ్య దూ రం మరింత పెరిగింది. అప్పటి నుంచి చైనా అమెరికాపై ద్వేషాన్ని కక్కుతోంది. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ యుద్ధంలో చైనా రష్యాకు భారీగా ఆయుధాలనూ,ఆయుధ సామగ్రిని సరఫరా చేయడంతో అదే స్థాయిలో అమెరికా, దాని మిత్ర దేశాలు ఉక్రెయి న్‌కి ఆయుధాలను,క్షిపణులను అందిస్తున్నాయి.

# చాలీచాలని నీరు.. రైతుల పోరు



ఇచ్చోడ :మూడు కాలాల పాటు పంటలు పండాలంటే పుష్కలంగా నీరు ఉండాల్సిందే. కష్టపడేతత్వం రైతుకు ఉన్నా సాగు నీరు అందించే పరిస్థితి లేక ఇక్కట్లు పడుతున్నారు. చిన్నపాటి ప్రాజెక్టులు నీటిని అందించే పరిస్థితి లేక పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మరోవైపు నీటి కోసం గ్రామాల్లో రైతులు గొడవలకు దిగడం, సమస్యను పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లడం పరిపాటిగా మారుతోంది. మొదటి పంటపై కాలం కనికరించక.. రెండో పంటపైనే రైతులు ఆశలు పెంచుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితిలో నీరు అందక పంట ఎండుముఖం పడుతుం డటంతో కన్నీరు పెట్టుకుంటున్నారు. బోథ్, బజార్‌హత్నూర్, సిరికొండ మండలంలో నిర్మించిన ప్రాజెక్టుల నీరు అందని దయనీయ పరిస్థితి నెలకొంది. సిరికొండ మండలంలో నిర్మించిన చిక్‌మాన్ ప్రాజెక్ట్‌ను 3 వేల ఎకరాలకు సాగు నీరు అందించే లక్ష్యంగా 2007లో నిర్మించారు. సరైన తూములు లేకపోవడం, నీరంతా వృథాగా పోతుండటంతో ఆయకట్టు రైతుల పొలాలకు నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలువల పరిస్థితి అధ్వానంగా మారింది. సిరికొండ మండలంలో 15 వేల ఎకరాలు ఉండగా, ప్రతి రైతు పొలానికి సాగు నీరు అందించే సామర్థ్యం చిక్‌మాన్ జలాశయానికి ఉంది. పాలకులు, అధికారులు దృష్టి సారించి ఆయకట్టును పెంచేలా చర్యలు చేపడితే ఈ మండలంతో పాటు చుట్టు పక్కల మండలాల రైతులకు ఎంతో మేలు జరిగే ఆస్కారముంటుంది. ఉన్న కొద్ది పాటి విస్తీర్ణంలో సాగవుతున్న పొలాలకు నీరు అందక ఎండిపోతున్నాయి. వాగుల్లో గుంతలు చేసి పొలాలకు నీరు అందిస్తున్నారు. బజార్‌హత్నూర్ మండలం దేగామ ప్రాజెక్ట్ పరిస్థితి అధ్వానంగా మారింది. సరైన కాలువలు, తూములు లేక నీరంతా వృథాగా పోతోంది. చివరికి ఖరీఫ్ కాలంలో రైతుల పొలాలకు నీరు అందడం లేదు. కాలువల్లో చేరిన పూడిక తీసేందుకు రైతులు ఏటా అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుంది. అనుకున్న సాగు కంటే మూడింతలు తక్కువ విస్తీర్ణంలోనే ఈ నీటితో పంటలు సాగు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తే బజార్‌హత్నూర్ మండలంలోని 70 శాతం గ్రామాలతో పాటు ఇచ్చోడ మండలంలోని కొన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో నీరు అందుతుంది. ప్రస్తుతం కొన్ని గ్రామాల రైతులకు మాత్రమే నీరు అందడంతో ఆశించిన ఫలితం ఉండడం లేదు.

# ఇక ఆన్‌లైన్‌లో రోగుల వివరాలు



ఆదిలాబాద్ :రోగుల పేర్లను ఈ-హెచ్‌ఐఎంఎస్‌లో నమోదు చేస్తూ ప్రత్యేక ఐడీని సృష్టిస్తున్న సిబ్బంది వ్యాధి పీడితుల వివరాలన్నీ ఇక ప్రత్యేక యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఒకసారి ఆసుపత్రికి వచ్చిన బాధితుడి వివరాలన్నీ సేకరించి ఇందులో నిక్షిప్తం చేస్తారు. ఇలా చేయటం వల్ల ఆ తరువాత రోగి రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినా వివరాలన్నీ అందుబాటులో ఉంటాయి. ఇది వరకు అతను ఏ జబ్బుకు గురయ్యాడు? ఎలాంటి చికిత్స అందించారు? తదితర వివరాలన్నీ అందులో స్పష్టంగా ఉండటంతో ప్రస్తుతం రోగికి ఎలాంటి చికిత్స అందించాలో నిర్ణయించి మెరుగైన వైద్యం అందించటానికి వీలుగా ప్రభుత్వం ఈ విధానానికి శ్రీకారం చుడుతోంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈ విధానం అమలు చేయటానికి ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలల అధికారులతో నిర్వహించిన జూమ్ సమావేశంలో ఈ-హెచ్‌ఐఎంఎస్ గురించి వివరించి పలు సూచనలు చేశారు. కొత్తగా ప్రవేశపెడుతున్న ఈ విధానంలో రోగికి సంబంధించిన సమస్త సమాచారం ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటుంది. ఈ-హెచ్‌ఐఎంఎస్(ఈ-హెల్త్ మేనేజ్‌మెంట్ సిస్టం) అమలు చేయనున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగికి ఇది వరకైతే సిబ్బంది ప్రిస్క్రిప్షన్ చీటీపై పేరు, వయసు, చిరునామా రాసి సంబంధిత వైద్యుని వద్దకు వెళ్లటానికి సూచించేవారు. ప్రస్తుతం ఆసుపత్రికి వచ్చిన రోగి ఆధార్‌కార్డును విధిగా తీసుకురావాల్సి ఉంటుంది. అతని పూర్తి వివరాలను ఈ కొత్త విధానంలో ఈ-హెచ్‌ఐఎంఎస్ యాప్‌లో నమోదు చేస్తారు. అందులో సదరు రోగికి సంబంధించి ఐడీని క్రియేట్ చేస్తారు. అనంతరం ఆ ఐడీతో ఉన్న ప్రిస్క్రిప్షన్ తీసుకొని బాధితుడు వైద్యుని వద్దకు వెళితే అక్కడ అందుబాటులో ఉన్న అంతర్జాలంతో అనుసంధానించిన కంప్యూటర్‌లో వైద్యుడు వివరాలను తెలుసుకుంటాడు. వ్యాధి లక్షణాలు తెలుసుకొని అవసరమైన చికిత్సలు అందిస్తూ మందులను రాసిస్తారు. అవసరమైతే పరీక్షలు చేయించి ఫలితాలను, అతనికి అందించిన చికిత్సలు, మందుల వివరాలను ఆ యాప్‌లో నమోదు చేస్తారు. ఇలా చేసిన అనంతరం ఆ బాధితుడు మళ్లీ కొన్నాళ్లకు మరేదైనా జబ్బుకు గురై ఏ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినా అతని వద్ద ఉన్న ఐడీ ద్వారా బాధితుని వివరాలను ఆ యాప్‌లో పరిశీలిస్తారు. గత చరిత్ర అంతా ఇది వరకే అందులో నిక్షిప్తమై ఉండటం వల్ల ప్రస్తుతం అతనికి ఎలాంటి చికిత్స అందించాలో వైద్యులు నిర్ధారిస్తారు. ఇలా చేయటం వల్ల దుష్పరిణామాలు తలెత్తకుండా మెరుగైన చికిత్స అందించటానికి వీలవుతుంది.

# తూకం.. తకరారు

## భారీగా తరుగు వస్తున్న బియ్యం



ఆసిఫాబాద్: నిరుపేదల ఆకలి తీర్చే రేషన్ బియ్యం అన్నిరకాలుగా పక్కదారి పట్టడం సర్వ సాధారణంగా మారింది. నిత్యం వందల క్వింటాళ్ల బియ్యం పొరుగు రాష్ట్రానికి రోడ్డు, రైలు మార్గంలో అక్రమంగా తరలుతుండగా, మరోవైపు డీలర్లకు వచ్చే బియ్యం గణనీయంగా తక్కువగా వస్తుండటం లబ్ధిదారులకు శరాఘాతంలా మారుతోంది. తూకం ప్రక్రియ ఎక్కడా సక్రమంగా అమలు కాకపోవడం వల్ల చివరికి ప్రజలే నష్టపోతున్నారు. పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. అనేక చోట్ల లబ్ధిదారులకు వచ్చే బియ్యంలో కిలో, రెండు కిలోలు తక్కువగా వస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని ఎంఎల్ఎస్ (మండలస్థాయి నిల్వ) గోదాంలకు ఎఫ్‌సీఐ(ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) నుంచి బియ్యం వస్తాయి. వెంటనే తూకం వేసి తీసుకోవాలి. ఇక్కడి నుంచి రేషన్ డీలర్లకు బియ్యం వెళ్తాయి. మరోసారి తూకం వేసి తీసుకెళ్లాలి. ఈ రెండు సార్లు నిబంధనలకు అధికారులు నీళ్లు వదులుతున్నారు. లారీల నుంచి నేరుగా అలాగే డీలర్లకు పంపించడంతో 50 కిలోల ఒక్కో సంచికే నాలుగు కిలోల చొప్పున క్వింటాలుకు 8 కిలోల మేరకు తరుగు వస్తోంది. పౌర సరఫరాలశాఖ అధికారుల తనిఖీల్లో ఈ విషయం బయటపడినా, ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. గోనె సంచి సైతం అర కిలో వరకు ఉంటుంది. వాస్తవంగా డీలర్లకు నిర్ణీత బరువు కంటే అర కిలో బియ్యం ఎక్కువ రావాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా తక్కువగా బియ్యం రావడం పారిపాటిగా మారింది. నవంబరు 2022లో మంచిర్యాల పట్టణంలో ఓ డీలర్ దుకాణాన్ని పౌరసరఫరాలశాఖ అధికారులు తనిఖీ చేయగా, 50 కిలోల సంచికి బదులుగా అందులో 40 కిలోలుగా ఉన్నట్లుగా అధికారులు గుర్తించినా, ఎంఎల్ఎస్ పాయింట్ బాధ్యులపై ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలో డీలర్ లబ్ధిదారులకు ఇస్తున్న బియ్యంలో ప్రతీ ఒక్కరికి ఒకటి రెండు కిలోలు తక్కువ వచ్చిందని తూనికలు కొలతలశాఖ అధికారులు గత నెలలో గుర్తించారు. తూకం ప్రక్రియనే లేకపోవడంతో ఎంఎల్ఎస్ పాయింట్లలో హమాలీ ఛార్జీలకు రెక్కలు వస్తున్నాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న 24 ఎంఎల్ఎస్ పాయింట్లలో ఒక్క బస్తా దించి తూకం వేసినందుకు రూ.11 చొప్పున అంటే, రెండుసార్లు తూకం వేసినందుకు రూ.22 ఖర్చు చేస్తున్నారు. నాలుగు జిల్లాల్లో ఒక్కో నెలకు 1,30,25,770 కిలోల బియ్యం కేటాయిస్తుండగా, ఇందుకు రూ.28 కోట్ల వరకు హమాలీ ఖర్చులకే చెల్లిస్తున్నారు.

# కూడళ్లలో కనిపించని ట్రాఫిక్ నియంత్రణ



నిర్మల్: మారుతున్న కాలానికనుగుణంగా ప్రజల అవసరాలు ఎక్కువయ్యాయి. ఫలితంగా వాహన వినియోగమూ పెరిగింది. దీనికనుగుణంగా రహదారుల విస్తరణ పూర్తిస్థాయిలో జరగకపోవడంతో ప్రధాన పట్టణాల్లో ట్రాఫిక్ తిప్పలు నిత్యకృత్యంగా మారాయి. కొన్నిచోట్ల సిగ్నల్స్ ఏర్పాటుచేసినా.. నిర్వహణను మర్చిపోవడంతో అవి నిరుపయోగమయ్యాయి. ఫలితంగా పరిస్థితి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారింది. జిల్లాకేంద్రంలోని శివాజీచౌక్ 44, 61వ జాతీయరహదారుల జంక్షన్. దీనికితోడు నిర్మల్- రాయికల్ రోడ్డును కొత్త నేషనల్ హైవేగా ప్రకటించి విస్తరణ పనులు చేపడ్తున్నారు. అంటే.. ఇది మూడు జాతీయ రహదారులకు అడ్డా అన్నమాట. నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటాయి. ట్రాఫిక్ నియంత్రణ కోసం చాలారోజుల కిందటే ఇక్కడ సిగ్నల్స్ ఏర్పాటుచేశారు. అయితే నిర్వహణలోపం కారణంగా ఇవి తరచూ మొరాయిస్తున్నాయి. దీంతో సిగ్నల్స్ వెలగక వాహనాల రాకపోకలు ఇష్టారీతిన సాగుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో స్థానిక వాహనాలూ పెద్దసంఖ్యలో ఉండటంతో కొన్ని సందర్భాల్లో ప్రమాదాలు తప్పటం లేదు. ప్రాణాపాయం లాంటి ఘటనలు అరుదే అయినా.. గాయపడటం మాత్రం సర్వసాధారణం అన్నట్లుగా మారింది. పట్టణంలోని వివేక్‌చౌక్, జయశంకర్ సర్కిల్, మినీట్యాంక్‌బండ్, ఈద్‌గాం ప్రాంతంలోనూ ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నాయి. కానీ, చాలావరకు ఇవేవీ పనిచేయడం లేదు. నామ్‌కే వాస్తే అన్నట్లుగా ఇవి కేవలం చూడటానికే పనికొస్తున్నాయి తప్ప వాహనాల రాకపోకలను నియంత్రించడంలో విఫలమవుతున్నాయి. వివేక్‌చౌక్ ప్రాంతంలోని ట్రాఫిక్ సిగ్నల్స్‌లో ఓ బల్బు కిందకు వేలాడుతోందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పోనీ, ట్రాఫిక్ సిబ్బందిని అందుబాటులో ఉంచైనా పరిస్థితిని చక్కదిద్దుతున్నారా అంటే అదీ లేదు. సిగ్నల్స్ పనిచేయని కారణంగానే ఈ పరిస్థితి నెలకొందని కాదు. రహదారులు ఇరుకుగా మారడం, రోడ్డుపైకి వస్తున్న దుకాణాలు, చిరువ్యాపారాల నిర్వహణ కారణంగా వాహనదారులకు ఆటంకం ఏర్పడుతోంది. బస్టాండ్ ప్రాంతంలో కేవలం ఒక వాహనం మాత్రమే సాఫీగా వెళ్లగలిగే పరిస్థితి కనిపిస్తుంది. మిగతా అంతా ఇష్టారీతిన నిలిపిన వాహనాలు, చిరు వ్యాపారాలే కారణం. ఎప్పుడైనా ఏదైనా విమర్శలు వచ్చినా, ఫిర్యాదులొచ్చినా ఒకటి, రెండు రోజులు హడావిడి చేయడం, ఆ తర్వాత పరిస్థితిని మర్చిపోవడం సర్వసాధారణం. భైంసా పట్టణంలోని శివాజీచౌక్‌లో వారం రోజుల క్రితం ఓ ద్విచక్రవాహనదారుడు రోడ్డు దాటేందుకు ప్రయత్నిస్తుండగా లారీ ఢీకొట్టింది.

# సైన్యంపై తప్పుడు ప్రచారం చేస్తే 15ఏళ్ల జైలు శిక్ష..



## కొత్త చట్టం చేసిన రష్యా

ఢిల్లీ: రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం కొనసాగుతోంది. వరుసగా 10వ రోజూ ఉక్రెయిన్ పై బాంబుల వర్షం కురిపిస్తున్నాయి రష్యా సేనలు. ఉక్రెయిన్ కూడా అంతే దీటుగా ప్రతిఘటిస్తోంది. రష్యా బలగాలపై ఎదురు దాడి చేస్తోంది. అయితే రష్యా-ఉక్రెయిన్ల మధ్య జరుగుతున్న యుద్ధం.. ఆ వార్తల ప్రచారం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని కొత్త చట్టాలు చేస్తున్నాయి ఇరు దేశాలు. నిన్న రష్యా ఆస్తులను సీజ్ చేసుకునేందుకు ఉక్రెయిన్ పార్లమెంట్ చట్టం చేసింది. కాగా, ఇవ్వాల రష్యా కూడా అలాంటి చట్టం ఒకటి కొత్తగా తీసుకొచ్చింది. తమ సైన్యంపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలుండేలా చేసిన చట్టానికి శుక్రవారం రష్యా పార్లమెంటు ఆమోద ముద్ర వేసింది. ఈ చట్టం ప్రకారం రష్యా సాయుధ దళాలపై తప్పుడు ప్రచారం చేయడాన్ని జైలు శిక్ష విధించదగిన నేరంగా పరిగణిస్తారు. రష్యా సైన్యంపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం వ్యాప్తి చేసిన వారికి 15 ఏళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధిస్తారు. ఈ మేరకు రష్యా పార్లమెంటులోని దిగువ సభ ఈ చట్టానికి ఆమోద ముద్ర వేసింది. రష్యా బలగాల దాడిలో ఉక్రెయిన్ కు తీవ్ర నష్టం జరుగుతోంది. అయినప్పటికి ఉక్రెయిన్ కూడా అంతే స్థాయిలో విరుచుకుపడుతోంది. రష్యా సైన్యాన్ని, వారి యుద్ధ వాహనాలను ధ్వంసం చేస్తోంది. ఇప్పటిదాకా ఉక్రెయిన్ సైన్యం దాడిలో 9వేల 166 మంది రష్యా సైనికులు చనిపోయారని ఉక్రెయిన్ రక్షణ శాఖ వెల్లడించింది. అంతేకాదు 251 రష్యా యుద్ధ ట్యాంకులను ధ్వంసం చేశామని, 33 యుద్ధ విమానాలు, 37 హెలికాప్టర్లను కూల్చేశామని తెలిపింది. తమ దాడుల్లో రష్యాకు చెందిన 105 ఫిరంగులు, 939 సిబ్బందిని తరలించే వాహనాలు, 50 క్షిపణి లాంచర్లు, 2 పడవలు, 404 కార్లు, 60 ఇంధన ట్యాంకులు, 3 డ్రోన్లు, 18 యుద్ధ విమాన వినాశక మిసైల్ వ్యవస్థలను ధ్వంసం చేశామని ఉక్రెయిన్ రక్షణ శాఖ చెప్పింది. అయితే ఉక్రెయిన్ పై రష్యా సేనలు దాడులను మరింత తీవ్రతరం చేశాయి. ఉక్రెయిన్ మొత్తాన్ని స్వాధీనం చేసుకోవడానికి ముందస్తుగానే అన్ని రకాలుగా ప్రణాళికలు రూపొందించుకుంది రష్యా.. ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 470 క్షిపణులు ప్రయోగించినట్లు అమెరికా ఓ ప్రకటనలో తెలిపింది. వాటిలో 230 ఉక్రెయిన్ లోని మొబైల్స్ వ్యవస్థల ద్వారా, 150 రష్యా భూభాగం నుంచి, 70 బెలారస్ నుంచి, మరికొన్నింటిని నల్ల సముద్రంలోని నౌకల ద్వారా రష్యా ప్రయోగించినట్లు తెలిపింది.

# అటవీ ఉత్పత్తులకు బ్రాండింగ్..

## విపరీతంగా పెరిగిన గిరాకీ..



గిరిపుత్రుల కష్టాన్ని దోపిడీ చేస్తున్న దళారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటకట్టిస్తోంది. అడవి బిడ్డల శ్రమ, కష్టం వృథా కాకుండా వారు సేకరిస్తున్న వందకు పైగా వివిధ రకాల ఉత్పత్తులకు 'బ్రాండింగ్' కల్పించి, వాటిని గిరిజన సహకార సం(జీసీసీ) ద్వారా మార్కెట్‌లో విక్రయిస్తోంది. ఇవి అరుదుగా దొరికే రకాలు, స్వచ్ఛమైన ఉత్పత్తులు కావడంతో మార్కెట్లో వీటికి మంచి గిరాకీ ఉంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉత్పత్తులకు సంబంధించి రూ.34 కోట్ల టర్నోవర్ జరుగుతోంది. వచ్చే ఏడాది దీని విలువ ఏకంగా 40-50 శాతం పెరగనుంది. ఈ పరిణామాలు గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపడమే కాక వారికి ఆర్థిక దన్నుగా నిలుస్తున్నాయి. నల్లమల ప్రాంతంలో గిరిజనులు ఎక్కువగా నివసిస్తున్నారు. వీరి అభివృద్ధి కోసం గిరిజన సహకార సంస్థ (జీసీసీ)ను 1987లో నంద్యాలలో స్థాపించారు. శ్రీశైలంలో ఐటీడీఏ ఏర్పడిన తర్వాత దీంతో కలిసి పనిచేసేందుకు 1989లో జీసీసీని శ్రీశైలానికి తరలించారు. రాష్ట్ర విభజన తర్వాత శ్రీశైలం డివిజన్‌లో నంద్యాల, ప్రకాశం జిల్లా దోర్నాలలో రెండు గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సొసైటీలు ఏర్పాటు చేశారు. ఇవికాకుండా పాడేరు, చింతపల్లి, రంపచోడవరంలోనూ సొసైటీలున్నాయి. వీటి పరిధిలోని మండలాల్లో గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేస్తారు. తేనె, చింతపండు, త్రిఫల చూర్ణం, నన్నారి, అలోవిరా, జాస్మిన్, నీమ్ ఇంటర్నేషనల్ సబ్బులు, ఉసిరి, శీకాకాయ, కుంకుడు కాయలు, వీటిద్వారా తయారు చేసిన షాంపులు, రాజ్మా చిక్కుళ్లతో పాటు- 105 రకాల ఉత్పత్తులు సేకరిస్తున్నారు. ఇందులో కర్నూలు, ప్రకాశం జిల్లాలోనే 58 రకాల ఉత్పత్తులు సేకరిస్తున్నారు. ఇవన్నీ ఎలాంటి కల్తీ లేకుండా లభించే స్వచ్ఛమైన అటవీ ఉత్పత్తులు. వీటిని ప్రాసెసింగ్ చేసి ప్యాకింగ్ చేసి 'జీసీసీ' పేరుతో బ్రాండింగ్ చేస్తున్నారు. ఇంకొన్ని ఉత్పత్తుల ద్వారా సబ్బులు, షాంపులతో పాటు అరకు కాఫీ, వైశాఖీ కాఫీపొడి తయారుచేస్తున్నారు. వీటికోసం హైదరాబాద్, తిరుపతి,రాజమహేం ద్రవరం, విజయవాడ, విశాఖపట్నంలో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ నుంచి నేరుగా మార్కెట్లకు విక్రయిస్తున్నారు. వీటి బ్రాండింగ్‌తో పాటు మార్కెటింగ్ విశాఖపట్నంలోని జీసీసీ ఆధ్వర్యంలో జరుగుతోంది. బ్రాండింగ్, వాటి ధర, ఉత్పత్తికి సంబంధించిన పూర్తి వివరాలు ప్యాకెట్‌పై ముద్రిస్తున్నారు. కల్తీ లేని స్వచ్ఛమైన ఉత్పత్తులు కావడంతో మన రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా వీటికి ఎక్కువ డిమాండ్ ఏర్పడుతోంది. ఇటీవల కాలంలో జీసీసీ ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతుండడంతో గిరిజనులు కూడా ఎక్కువగా అటవీ ఉత్పత్తులు సేకరిస్తున్నారు. రాష్ట్రంలో అటవీ ఉత్పత్తులపై ఆధారపడే గిరిజనులు 3.78 లక్షల మంది ఉన్నట్లు తెలుస్తోంది. వీరు సేకరిస్తున్న ఉత్పత్తులను ప్రభుత్వం వినియోగదారులకు అందుబాటులోకి తేవడం ద్వారా కల్తీలేని స్వచ్ఛ ఉత్పత్తులను ప్రజలకు అందిస్తోంది.

సూపర్ మార్కెట్లలో జీసీసీ బ్రాండ్ ఉత్పత్తులు భారీగా సేల్ అవుతున్నాయి. దీంతో కొన్ని ఉత్పత్తులు లభించడంలేదు. గిరిజనుల ఉత్పత్తులు కొనుగోలు చేయడంతో పాటు వీరికి అవసర మయ్యే వస్తువులు వినియోగించేలా నంద్యాల, ప్రకాశం జిల్లాలోని దోర్నాల సొసైటీలతో పాటు ఇతర సొసైటీలలో నిత్యావసర డిపోలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యం, చక్కెర, కందిపప్పుతో పాటు జీసీసీ బ్రాండ్ పసుపు, కారం, చింతపండు, కాఫీ, సబ్బులు, షాంపులు, తదితర వస్తువులు ఇక్కడ అందిస్తారు.

# నేతల్లో ఘర్ వాపసీ టెన్షన్

నిజామాబాద్: ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ఎల్లారెడ్డి రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అదిగో తోక అంటే.. ఇదిగో పులి అన్నట్టుగా రకరకాల ప్రచారాలు షికారు చేస్తున్నాయి. అధికార టీఆర్ఎస్‌ను వీడి వెళ్లిన పలువురు నేతలు.. తిరిగి వచ్చేస్తారన్నది ఆ ప్రచార సారాంశం. దీంతో లోకల్ ఎమ్మెల్యే జాజల సురేందర్‌లో గుబులు మొదలైందని చెబుతున్నారు.ఎల్లారెడ్డి టీఆర్ఎస్ అడ్డా. 2009 నుంచి ఇక్కడ ఏనుగు రవీందర్‌రెడ్డి టీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చారు. 2018లో మాత్రం ఆయన కాంగ్రెస్ అభ్యర్థి జాజల సురేందర్ చేతిలో ఓడిపోయారు. మారిన రాజకీయ పరిణామాల్లో భాగంగా సురేందర్ గులాబీ గూటికి చేరుకోవడంతో ఇరకాటంలో పడ్డారు రవీందర్‌రెడ్డి. ఒకే ఒక్క ఓటమితో అధికారపార్టీలో గుర్తింపు పోయిందని భావించారో ఏమో రవీందర్‌రెడ్డి టీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పేశారు. మాజీ మంత్రి ఈటల రాజేందర్‌తో కలిసి బీజేపీలో చేరిపోయారు. అప్పట్లో ఈటలతోపాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మరికొందరు సైతం కాషాయ కండువా కప్పుకొన్నారు. అయితే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత రెబల్ అభ్యర్థి రవీందర్‌సింగ్ టీఆర్ఎస్‌కు ఘర్ వాపసీ కావడంతో కొత్త చర్చ షికారు చేస్తోంది. రవీందర్‌రెడ్డి మిగతా నాయకులు తిరిగి గులాబీ గూటికి వచ్చేస్తారని ప్రచారం జోరందుకుంది. రవీందర్‌రెడ్డి టీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు ఎమ్మెల్యే సురేందర్‌తో పడేది కాదు. ఇద్దరూ అధికారపార్టీలో ఉన్నప్పటికీ ఎవరి వర్గం వారిదే. ఎమ్మెల్యే మాటే ఫైనల్ కావడంతో జీర్ణించుకోలేకపోయేవారు రవీందర్‌రెడ్డి. పార్టీ పెద్దల అండతో సురేందర్ ఏదో నెట్టుకొచ్చినా.. తాజా ప్రచారం మాత్రం ఎమ్మెల్యేకు కునుకు లేకుండా చేస్తోందట. రవీందర్‌రెడ్డి తిరిగొస్తే తన పరిస్థితి ఏంటనే టెన్షన్‌లో ఉన్నారట. ఎమ్మెల్యే బాధ ఇలా ఉంటే.. జరుగుతున్న ప్రచారంపై రవీందర్‌రెడ్డి గుర్రుగా ఉన్నారట. తాను బీజేపీని వీడే పరిస్థితే లేదని అనుచరులకు తేల్చి చెబుతున్నారట మాజీ ఎమ్మెల్యే. కావాలనే ప్రత్యర్థులు ఈ ప్రచారం తీసుకొచ్చారని.. ఇదో పెద్ద కుట్రగా ఆయన అనుమానిస్తున్నారట.రవీందర్‌రెడ్డి ఎంత చెప్పినా.. ఎన్ని వివరణలు ఇచ్చినా.. ఆయన కేడర్‌లో మాత్రం కొన్ని సందేహాలు అలాగే ఉన్నాయట. రాజకీయాల్లో ఎప్పుడేం జరుగుతుందో చెప్పలేమని.. రవీందర్‌రెడ్డినే నమ్ముకున్న తమ పరిస్థితి రేపు ఎలా ఉంటుందో అని అనుచరులు ఆందోళన చెందుతున్నారట. మొత్తానికి ఒక ప్రచారం..అటు ఎమ్మెల్యేలోనూ? ఇటు మాజీ ఎమ్మెల్యే శిబిరంలోనూ పెద్ద అలజడే తీసుకొచ్చింది. మరి.. ఎల్లారెడ్డి రాజకీయాల్లో పెను మార్పులు ఉంటాయో లేదో చూడాలి.


# పార్టీ నేతల్లో నిరాశ... నిస్పృహ

విజయవాడ,: ఏపీలో ఏ వర్గం ప్రజలు ప్రభుత్వం పట్ల అంత సంతృప్తిగా లేరు. మరీ అసంతృప్తిగా లేరు. జగన్ అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లవుతుంది. అయితే ఈ మూడేళ్లలో ప్రజల మూడ్ ఎలా ఉందో కనుగొనే ప్రయత్నం చిన్నదే అయినా ఫలితం మాత్రం నాకు కొంత అర్థమయింది. జగన్ మీద ఒక వర్గం మీడియా దుష్ప్రచారం చేస్తుందని నేను కూడా అనుకున్నాను. ప్రతి పనిలో తప్పులు వెతుకుందని భావించాను. కానీ నాకు తెలిసిందేమిటంటే అందులోనూ 50 శాతం నిజాలే ఉన్నాయి. జగన్ పార్టీ నేతలు అనుకున్నట్లు వచ్చే ఎన్నికల్లోనూ తామే అధికారంలోకి వస్తామనుకోవడం భ్రమేనని పించింది. జగన్ కూడా తాను 3.5 కోట్ల మందికి ప్రతి ఏటా ఏదో ఒక పథకం రూపంలో లబ్ది అందచేస్తున్నానని, ఈ ఓట్లన్నీ తమవేనన్న భావనలో ఉన్నట్లు ఉంది. అలా అనుకుంటే పొరపాటు పడినట్లే. ఆటో కార్మికులకు ఇస్తున్న పదివేల రూపాయలతో వారు ఏమంత సంతోషంగా లేరు. జగన్ ఇస్తున్నాడన్న తృప్తి ఉంది తప్పించి ఈ ప్రభుత్వానికే తిరిగి ఓటు వేయాలన్న కసి వారిలో నాకు కన్పించలేదు. వారితో స్వయంగా మాట్లాడటంతో నాకు ఈ విషయం అర్థమయింది. తాడేపల్లి కార్యాలయంలో బటన్ నొక్కి డబ్బులు లబ్దిదారుల ఖాతాల్లోకి మళ్లించినంత మాత్రాన పెద్దగా జగన్ పట్ల సానుకూలత నాకు కన్పించలేదు.ఇక ఏపీలో అభివృద్ధి ఎంత మాత్రం జరగలేదన్నది కొందరి అభిప్రాయం. కరోనా కారణంగా తాము ఏమీ చేయలేకపోయామన్న వైసీపీ నేతల వాదనను కూడా ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. తమ ప్రాంతానికి జరిగిన అభివృద్ధిపై వారు బాగానే చర్చించుకుంటున్నట్లు కన్పించింది. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి అభివృద్ధిలో తేడాపై ఏపీ ప్రజలు ఒక స్పష్టతతో ఉన్నారు. మూడేళ్ల నుంచి ఒక్క అభివృద్ధి పని చేయలేదన్న భావనతో ఉన్నారు. కనీసం రహదారులకు మరమ్మత్తులు చేసిన పాపాన పోలేదన్న భావన వారిలో నాకు కన్పించింది. వైఎస్ వివేకా హత్య కేసుపై కూడా జనంలో చర్చ బాగానే జరుగుతుంది. జగన్ తన సోదరి వైఎస్ సునీతను ఈ కేసు విషయంలో దూరం చేసుకోవడాన్ని తప్పుపడుతున్నారు. బాబాయి హత్య కేసులో నిందితుడు ఎవరో తేలితే బాగుంటుందన్న అభిప్రాయం ప్రజల్లో కన్పించింది. అలాగే తన సోదరి షర్మిలను రాజకీయంగా పక్కన పెట్టడంపై కూడా ప్రజల్లో పెద్దయెత్తున చర్చ కనిపిస్తుంది. వైఎస్ కు ఆత్మీయులందరూ జగన్ కు దూరమవుతున్న విషయంపైన కూడా ప్రజలు చర్చించుకోవడం కన్పించింది.

ఒక వర్గం అంటూ లేదు. వ్యాపారులు, ఉద్యోగులు, సామాన్యుల వరకూ ప్రభుత్వం పట్ల అసంతృప్తితో ఉన్నట్లు కనిపించింది.జిల్లాల ఏర్పాటుపై కూడా పెద్దగా ప్రజలు తృప్తిగా లేరు. అశాస్త్రీయంగా జిల్లాలను విభజించారని, దశాబ్దాల కాలంగా ఒక జిల్లాలో ఉన్న ప్రాంతాలను విడకొట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జగన్ అనుకుంటున్నట్లు, అధికారులు చెబుతున్నట్లు ప్రభుత్వంపై సంతృప్త స్థాయి మాత్రం సరిగా లేదు. జగనన్న తోడు పథకాలు కలసి వస్తాయన్న నమ్మకం నాకయితే కలగడం లేదు. కొంత విపక్ష నేత సమర్థత, పాలనపైనే చర్చించుకోవడం నాకు కన్పించింది. విన్పించిింది. నేను పర్యటించిన జిల్లా వైసీపీ, టీడీపీ?లకు వన్ సైడ్ మాత్రం కాదు. గత ఎన్నికల్లోనూ రెండు పార్టీలకూ ఇక్కడ అత్యధిక స్థానాలు ఏకపక్షంగా వచ్చిందీ లేదు. రానున్న రెండేళ్లలో జగన్ అభివృద్ధిపై దృష్టి పెట్టి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే ఏమో చెప్పలేం కాని, ఇప్పటికయితే జగన్ కు వచ్చే ఎన్నికల్లో గెలవడం అంత సులువు కాదని వ్యక్తిగతంగా నాకు అన్పించింది.

# ఉత్తరప్రదేశ్‌లో జ్వరాల విజృంభణ

## - కాన్పూర్‌లో భారీగా హెచ్3ఎన్2 కేసులు



లక్నో : కోవిడ్ తగ్గుముఖం పట్టిందనుకొంటున్న సమయంలో ఉత్తర ప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో ఇటీవల జ్వరాల సంఖ్య పెరిగిపోతోంది. ప్రత్యేకించి కాన్పూరులో హెచ్3ఎన్2 ఇన్‌ఫ్లూయెంజా వైరస్ కేసుల సంఖ్య భారీగా పెరిగిపోతోంది. హాల్లెట్ ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ఒక్క రోజులో జ్వరం, నిరంతరాయ దగ్గు, శ్వాసకోశ సమస్యలతో 200 కేసులు రావడం కలకలం రేపింది. వీటిల్లో 50 మంది రోగులను ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ఈ ఆసుపత్రి బయట రోగు లు బారులు తీరి కనిపించారు. మరోవైపు ప్రయివేటు వైద్యశాలలకు కూడా జ్వర బాధితులు పోటెత్తారు. ఇన్‌ఫ్లూయెంజా ఎ వైరస్‌కు ఉప రకంగా భావిస్తున్న హెచ్3ఎన్2 వైరస్ గత నెల రోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వ్యాపిస్తోందని నిపుణులు తెలిపారు. అయితే యుపిలోని యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. రోగులకు సరైన సదుపాయాలు కల్పించడంలో చేతులు ఎత్తేస్తోంది.హాల్లెట్ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ వార్డు కిక్కిరిసిపోవడంతో రోగులను ఇతర వార్డులకు తరలించాల్సిన పరిస్థితి నెలకొంది. 'తొలుత ఐదు నుంచి ఆరు రోజుల పాటు జ్వరం, దగ్గు లక్షణాలు కనిపించాయి. ఆ తర్వాత శ్వాస తీసుకోవడంలో సమస్యలు తలెత్తడంతో కాన్పూర్ లోని వైద్యశాలకు తరలించాం" అని ఓ పేషెంట్ బంధువు వెల్లడించారు. ఈ పరిస్థితిపై ఆసుపత్రిలోని మెడిసిన్ డిపార్ట్‌మెంట్ అధిపతి రిచా గిరి మాట్లాడుతూ "వాస్తవానికి ప్రతిఏటా వాతావరణ మార్పులు వచ్చినప్పుడు ఇటువంటి కేసులు చూస్తాం. కానీ, ఈ సారి పేషెంట్ల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. వారిలో ఎక్కువ మందిలో జ్వ రం, దగ్గు, శ్వాసకోశ సమస్యలున్నాయి. గత 24 గంటల్లో కేవలం శ్వాసకోశ సమస్యలతోనే 24 మంది వైద్యశాలలో చేరారు. వారికి ఆక్సిజన్ అందించాల్సిన పరిస్థితి నెలకొంది. కొంతమంది వెంటిలేటర్లపై ఉన్నారు. వీరిలో కొంతమందికి బైపాప్ యంత్రం కూడా వాడాల్సి వచ్చింది. కొవిడ్-19 కాకుండా వేరే వైరస్‌గా గుర్తించడం చాలా క్లిష్టం. ఇన్‌ఫ్లూయెంజా ఎ వైరస్‌లో ప్రతి ఉపరకానికి ప్రత్యేకమైన కిట్ ఉంది' అని తెలిపారు.ఇటీవల దేశవ్యాప్తంగా ఆస్పత్రిలో చేరుతున్న వారిలో దాదాపు సగం మంది శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారే. వీరితో పాటు బయటి రోగులో హెచ్3ఎన్2 రకం వైరస్ కారణంగానే ఆరోగ్య సమస్యలు వస్తున్నట్లు ఐసిఎంఆర్ ప్రకటించిన సంగతి విదితమే. హెచ్3ఎన్2 ఉపరకాలు సాధారణ ఇన్‌ఫ్లూయెంజా వేరియంట్ల కంటే బలంగా ఉండటమే ఇందుకు కారణం. ఇది సోకిన 92 శాతం వ్యక్తుల్లో జ్వరం, ఒళ్లు నొప్పులు, 86 శాతం రోగుల్లో తీవ్రమైన దగ్గు, 27 శాతం బాధితుల్లో ఊపిరి అందకపోవడం, 16 శాతం మందిలో విపరీతమైన తుమ్ములు ప్రధాన లక్షణాలుగా ఉంటున్నాయి.

# పుంగనూరు ఆవుకు గుర్తింపు...

తిరుపతి,: మనదేశంలో సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు ఎక్కువే. అందులోనూ గోమాతకు మనం ఎంతో ప్రాధాన్యత ఇస్తాం. ఇంట్లోనే ఆవుల్ని పెంచుకుంటాం. మన చుట్టూ తిరిగే ఆవు దూడలు మన పిల్లలతో సమానంగా పెంచుతాం. ఆవు ఇంట్లో తిరిగితే అది ఎంతో శుభదాయకం అంటారు. ఒక ఆవు జాతి వల్ల ప్రపంచంలోనే ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. అదే చిత్తూరు జిల్లా పుంగనూరు గ్రామం. పుంగనూరు ఆవుకు అనేక ప్రత్యేతలు ఉండడంతో ఎక్కువమంది ఈ ఆవుని పెంచుకోవడానికి ఎంతైనా ఖర్చుపెడతారు. పుంగనూరు ఆవుకి మరింత గుర్తింపునిచ్చే ప్రయత్నం చేసింది కేంద్ర ప్రభుత్వం. ఇటీవల పోస్టల్ శాఖ' పుంగనూరు జాతి ఆవు' పేరిట పోస్టల్ స్టాంప్ విడుదల చేయడంతో ఆ గ్రామం , ఆవు జాతి గురించి తెలుసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు.పుంగనూరు పొట్టి జాతి ఆవులతో మరో గుర్తింపు వచ్చింది. ప్రపంచంలోనే 7090 సెం.మీ ఎత్తు అంటే సుమారు రెండు అడుగుల ఎత్తు వుండి 115 నుంచి 200 కిలోల బరువు ఉండే ఆవులు పుంగనూరు ఆవులు. లేత బూడిద, తెలుపు రంగులో విశాలమైన నుదురు, చిన్న కొమ్ములు కలిగి ఉంటాయి. ఇవి రోజుకు రెండు నుంచి మూడు లీటర్ల పాలు ఇస్తాయి. సాధార ఆవుపాలలో ఔషధ విలువలతో పాటు 3 నుంచి 3.5 వరకు వెన్న శాతం ఉంటుంది. అదే పుంగనూరు ఆవు పాలలో 8 శాతం ఉంటుంది. దీంతో ఈ ఆవుపాలకు మంచి ధర లభిస్తుంది. ఆరోగ్యానికి కూడా ఈ పాలు ఎంతో మంచివి.


తిరుమల తిరుపతి దేవస్థానాల గోశాలలో పుంగనూరు ఆవులను పెంచుతూ ఈ ఆవు పాల నుంచి వచ్చే నెయ్యిని శ్రీవారి అభిషేకానికి వాడుతుండడం మరో విశేషం. గతంలో ఆవుల్ని చాలాకొద్దిమంది మాత్రమే మేపేవారు. కానీ ఇప్పుడు పుంగనూరు తరహా ఆవుల్ని కొనాలంటే లక్షలు పెట్టాల్సిందే. దీంతో ఈ ఆవులు రైతుల పాలిట కామధేనువు లుగా మారాయి. తెలుగురాష్ట్రాల్లో ఉన్న పుంగనూరు ఆవుల సంఖ్య కేవలం మూడువందలు మాత్రమే అంటే వీటికి ఎంత ప్రాముఖ్యత వుందో అర్థం చేసుకోవచ్చు.

పుంగనూరు ఆవుల కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది. ఈ జాతి ఆవులు అంతరించి పోయే దశలో ఉండడంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పుంగనూరు జాతి ఆవుల మనుగడకు, పునరుత్పత్తికి రూ.63 కోట్ల వ్యయంతో 'మిషన్ పుంగనూరు రీసెర్చ్ ప్రాజెక్టు' అమలుకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులను మంజూరు చేసింది. తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం సహకారంతో కడప జిల్లా పులివెందులలోని ఏపీ సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ ఆన్ లైవ్‌స్టాక్ లిమిటెడ్‌లో ఐవీఎఫ్ సాంకేతికతో పుంగనూరు జాతి పశువులను ఉత్పత్తి చేసేందుకు ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నడుపుతోంది. పుంగనూరు ఆవు ఇంట్లో వుంటే అదో స్టేటస్ సింబల్.

### రష్యా స్టీల్ టైకూన్‌కు చెందిన ఖరీదైన నౌక సీజ్

రోమ్: రష్యా ఉక్కు వ్యాపారవేత్త, బిలియనీర్ అలెక్సీ మోర్డషోవ్‌కు చెందిన నౌకను ఇటలీలో సీజ్ చేశారు. రష్యాపై ఆంక్షల విధింపులో భాగంగా రష్యా వ్యాపారవేత్తకు చెందిన అత్యంత ఖరీదైన నౌకను స్వాధీనం చేసుకున్నారు. తీర ప్రాంత నగరం ఇంపీరియా వద్ద దీన్ని అదుపులోకి తీసుకున్నారు. లేడీ ఎం యాచ్ ఖరీదు సుమారు 70 మిలియన్ల డాలర్లు ఉంటుందని ఇటలీ అధికారులు అంచనా వేస్తున్నారు. లేడీ ఎం బోటును పోలీసులు చుట్టుముట్టారు. సివర్‌స్టాల్ స్టీల్ కంపెనీలో మోర్డషోవ్ ప్రధాన షేర్‌హోల్డర్. ఆ కంపెనీ ఆస్తులు బిలియన్లలో ఉన్నాయి. ప్రతి ఏడాది

ఆ కంపెనీ సుమారు 2.5 మిలియన్ల టన్నుల ఇనుమును సరఫరా చేస్తుంది. అయితే రష్యా అధికార భవనంతో లింకులు ఉన్న నేపథ్యంలో మోర్డషోవ్‌ను బ్లాక్‌లిస్టులో పెట్టారు.



# పరీక్షల కోసం విద్యాశాఖ

హైదరాబాద్, : తెలంగాణలో టెన్త్ పరీక్షలకు సమయం దగ్గర పడుతోంది. మే 11 నుంచి పరీక్షలు జరగనున్నాయి. అయితే పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ షెడ్యూల్ విడుదల చేసిన నాటి నుంచి విద్యార్థుల్లో టెన్షన్ మొదలైంది. ఎందుకంటే కరోనా వల్ల ఈ ఏడాది కూడా అంతంత మాత్రమే క్లాసులు జరిగాయ్. దీంతో విద్యార్థులను పరీక్షలకు ఎలా సన్నద్ధం చేయాలో అధికారులకు పాలుపోవడం లేదు. అటు పరీక్షలు ఎలా రాయాలో తెలియక విద్యార్థులు అయోమయంలో ఉన్నారు.తెలంగాణలో చివరిగా టెన్త్ పరీక్షలు 2018-2019 అకాడమిక్ ఇయర్‌లో జరిగాయి. ఆ తర్వాత రెండు బ్యాచ్‌ల విద్యార్థులను పరీక్షలు లేకుండానే పాస్ చేశారు. పరీక్షలు నిర్వహించాలని ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ వర్కవుట్ కాలేదు.ఈ ఏడాది మే నెలలో పరీక్షలు నిర్వహించాలని అధికారులు షెడ్యూల్ రిలీజ్ చేశారు. ఇప్పుడు టెన్త్ చదువుతున్న విద్యార్థులకు గత రెండేళ్లుగా పెద్దగా క్లాస్‌లు జరగలేదు. ఈ ఏడాది కూడా అంతంత మాత్రమే జరిగాయి. షెడ్యూల్ ప్రకారం జనవరి 10 లోపు సిలబస్ పూర్తి చేయాలి సంక్రాంతి సెలవులు, ఇతర కారణాలతో ఈ నెలాఖరు వరకు పూర్తిచేయాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు ఇచ్చారు. కానీ ఈసారి విద్యాశాఖ ఉన్నతాధికారులు పెద్దగా సీరియస్ గా తీసుకోవడం లేదు. దాంతో సిలబస్ ఇంకా పెండింగ్‌లోనే ఉంది.గతంలో ప్రతి ఏడాది పదో తరగతి పరీక్షలు మార్చిలో మొదలై ఏప్రిల్ వరకు జరిగేవి. డిసెంబర్ నుంచే ఎడ్యుకేషనల్ డైరెక్టరేట్ నుంచి దానికి తగ్గట్లుగా ప్రణాళికలు సిద్ధం చేసేవారు. కానీ ఇప్పుడు పరీక్షల నిర్వహణపై ఎలాంటి ప్రణాళిక లేదు.దాంతో తీవ్ర ఆందోళనలో ఉన్నారు విద్యార్థులు. పైతరగతులకు టెన్త్ క్లాస్ బేస్‌మెంట్ కాబట్టి మార్కులు తగ్గితే ఎలా అనే గందరగోళంలో ఉన్నారు. మార్చి నెలలో ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ పెట్టడానికి సన్నద్ధమవుతున్నారు. కానీ చాలా చోట్ల ఇంకా సిలబస్ కూడా పూర్తి కాలేదు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి.. టెన్త్ విద్యార్థులు పరీక్షలు రాయడానికి ప్రత్యేక శ్రద్ధ చూపించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఎకరాకు 6.23 క్వింటాళ్ల కొనుగోలుకు పరిమితి



ఆదిలాబాద్ :ఆదిలాబాద్ మండలం జందాపూర్ గ్రామానికి చెందిన రైతు నారాయణ 9 ఎకరాల్లో శనగ వేశారు. ఎకరానికి సగటున 8 క్వింటాళ్ల చొప్పున 72 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ప్రభుత్వ నిబంధనల మేరకు 49.84 క్వింటాళ్లు మాత్రమే విక్రయించుకోవడానికి వీలుంది. మిగిలింది ప్రైవేట్‌లో విక్రయించాలి. ఎకరా పరిమితిని 8 క్వింటాళ్లకు పెంచితే రైతులకు మేలు జరిగేదని ఆయన అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు విక్రయించాలంటే అన్నదాతలకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో శనగ కొనుగోలు చేసేందుకు జిల్లాలో మార్క్‌ఫెడ్ 9 కేంద్రాలను ఏర్పాటు చేసింది. పంట క్రయవిక్రయాల్లో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు.. రైతుల నుంచి మాత్రమే పంటను కొనుగోలు చేసేలా.. వ్యవసాయ శాఖ యాసంగి సర్వేలో పేర్లు నమోదు చేసుకున్న వారి నుంచి మాత్రమే కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రైతు పట్టాపాసుబుక్ నెంబర్ నమోదు చేయగానే ఎన్ని ఎకరాల్లో సాగు చేశారనే వివరాలు సంగణకంలో వస్తున్నాయి. ఆ వివరాల మేరకు ఎకరాకు 6.23 క్వింటాళ్ల చొప్పున ఎంత మొత్తం విక్రయించుకోవడానికి వీలుందనేది రైతు పేరున టోకెన్ ఇస్తున్నారు. ఆన్‌లైన్‌లో పేర్లు లేని రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. జిల్లాలో చాలా మంది రైతులకు ఈ సీజన్‌లో ఎకరానికి 8 క్వింటాళ్లపైనే దిగుబడి వచ్చింది. వ్యవసాయ శాఖ సైతం ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ప్రభుత్వం ఎకరాకు 6.23 క్వింటాళ్లు మాత్రమే తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. మిగిలిన పంటను విక్రయించడం పెద్ద సమస్యగా మారింది. జిల్లాలో ఈ సీజన్‌లో ఏడు లక్షల క్వింటాళు వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటికే ఆదిలాబాద్, జైనథ్, బేల, తాంసి తదితర కేంద్రాలను ప్రారంభించారు. శనగ కొనుగోళ్లలో అక్రమాలు జరగకుండా, ఏ రైతు నుంచి కొనుగోలు చేశారు. నాణ్యత తదితర వాటిని తెలుసుకునేందుకు గత సీజన్‌లో ప్రవేశపెట్టిన క్యూఆర్‌కోడ్ లేకుండానే ఈ సీజన్‌లో ఆదిలాబాద్ మార్కెట్లో కొనుగోలు చేస్తున్నారు. క్యూఆర్‌కోడ్ ప్రింటింగ్‌లో జాప్యం జరగడంతో తాజాగా టోకెన్‌లో లాట్ నెంబరును వేసి, ఆ నెంబరును రైతు విక్రయించిన సంచిపై వేస్తున్నారు. క్యూఆర్‌కోడ్ ఉంటేనే టోకెన్లు ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని, లాట్ నెంబరు వేయడంతో కొనుగోళ్లు వేగంగా జరుగుతున్నట్లు రైతులు తెలిపారు. ఆదిలాబాద్‌కు చెందిన రైతు నర్సింగ్ నాలుగెకరాల్లో శనగ పండించారు. ఎకరానికి ఆరు క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. అయితే పంట విక్రయించడానికి భారం రైతులపైనే వేస్తున్నారని అన్నారు. సంచిలో శనగను నింపినందుకు రూ.5, తూకంతో పాటు సంచి కుట్టినందుకు మరో రూ.5, మార్కెట్లో శనగను ఖాళీ చేసినందుకు రూ.100-200 చొప్పున తీసుకుంటున్నారని అన్నారు. కౌలు తీసుకొని పంటను సాగు చేసిన రైతులకు మద్దతు ధర లభించని పరిస్థితి నెలకొందని వాపోయారు. వ్యవసాయ శాఖ చేపట్టిన సర్వేను ప్రామాణికంగా తీసుకొని శనగ కొనుగోళ్లు జరుగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల మేరకు ఆన్‌లైన్‌లో పేర్లు ఉన్న రైతుల నుంచి నిర్ణయించిన మొత్తాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఎక్కువ దిగుబడి వచ్చిన రైతుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

# ప్రధాన రైళ్లు నిలపరెందుకు?



మంచిర్యాల:ఉత్తర, దక్షిణ భారతాన్ని కలిపే కీలకమైన రైల్వే మార్గంలో ఉన్న మంచిర్యాలలో ప్రధాన రైళ్లు ఆగకుండా దూసుకెళ్తున్నాయి. ఏ వన్ గ్రేడ్‌గా పరిణతి చెందిన మంచిర్యాల జిల్లా కేంద్రంతోపాటు పలు రైల్వేస్టేషన్లలో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేసి ఉన్నాయి. పై వంతెనలు..లో వంతెనలు.. నూతన రైళ్లు, స్టేషన్లలో సౌకర్యాలు, రైళ్ల నిలుపుదల వంటి ఎన్నో ఇబ్బందులున్నాయని 'న్యూస్‌టుడే'పరిశీలనలో స్పష్టమైంది. మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో ప్రధాన సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఇక్కడినుంచి దేశంలోని ప్రధాన నగరాలకు రాకపోకలు సాగుతుంటాయి. ఈ ప్రాంతవాసులు పారిశ్రామిక, వ్యాపారాలకు అనుగుణంగా రైల్వేలను ప్రధాన ప్రయాణ సాధనంగా ఉపయోగిస్తుంటారు. ఆదాయ పరంగా రోజుకు రూ. 5 లక్షల ఆదాయం కలి గిన స్టేషన్‌లో తదనుగుణంగా రైళ్ల నిలుపుదల లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక రైల్వే పై వంతెనను కలుపుతూ మరో వంతెన ఏర్పాటు, హమాలీవాడ వద్ద రైల్వేగేటు మూసి వేసిన సందర్భంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు హైటెక్‌సిటీ నుంచి రాజీవ్‌నగర్ వెళ్లే మార్గంలో రైల్వే వంతెనను పునరుద్ధరించాలి. ఏపీ ఎక్స్‌ప్రెస్, కేరళ, హంసఫర్, పూరి -కాజీపేట, బికనేర్, సంఘమిత్ర రైళ్లు నిలుపుదల చేయాలి. స్టేషన్‌లో ఉన్న లిఫ్టులు తరచూ మరమ్మతులకు గురికావడంతో వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రామకృష్ణాపూర్: సుమారు 40 వేల జనాభా, నిత్యం వందలాది మంది ప్రయాణాలు సాగించే పట్టణంలోని రవీంద్రఖని రైల్వే స్టేషన్‌లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. తాగునీటి కుళాయిలు వినియోగంలో లేవు. మరుగుదొడ్ల తాళాలు తీయడం లేదు. స్టేషన్‌లో ఎటు చూసినా చెత్తాచెదారమే కనిపిస్తోంది. ప్రయాణికులతో రద్దీగా ఉండే స్టేషన్‌లో ఒక్క సీసీ కెమెరా లేదు. స్టేషన్‌లో కొన్ని చోట్ల నేల భాగంలో పగుళ్లు ఏర్పడగా, మరికొన్నచోట్ల విద్యుత్తు స్తంభాల తీగలు నిర్లక్ష్యంగాబయటికి వదిలేశారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై కొన్నిచోట్ల టైల్స్ విరిగిపోగా, సైడ్‌వాల్‌గా ఏర్పాటు చేసిన ఇనుప చువ్వలు విరిగిపోయాయి. తాండూరు: తాండూరు మండలంలోని రేచిని రోడ్ రైల్వే స్టేషన్ నుంచి రోజూ వందలాది మంది ఇతర ప్రాంతాలకు రైళ్ల ద్వారా రాకపోకలు సాగిస్తుంటారు. కానీ స్టేషన్‌లో పైవంతెన లేకపోవడంతో ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణికులు రైల్వే పట్టాల మీదుగా నిలిచిన రైళ్ల కిందనుంచి రాకపోకలు సాగిస్తున్నారు. అలా దాటుతున్న పరిస్థితుల్లో ప్రయాణికులు చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. రైల్వే పైవంతెన పనులు ప్రారంభమై నెలలు గడుస్తున్నా ముందుకు సాగడం లేదు.

# నిరీక్షణకు తెర.. ఫలించనున్న కల



నిర్మల్ :గొల్లకురుమలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం 4 ఏప్రిల్ 2017న గొర్రెల పంపిణీకి శ్రీకారం చుట్టింది. 75శాతం రాయితీపై రెండు విడతలుగా వీటిని పంపిణీ చేయాలని నిర్ణయించింది. జిల్లాల్లోని గ్రామ పంచాయతీల్లో ఎంపీడీవో, తహసీల్దార్, పశువైద్యాధికారి బృందం సభ్యులను డ్రా పద్ధతిలో ఎంపిక చేశారు. మొదటి, రెండో విడతల్లో కలిపి ఉమ్మడి జిల్లాలో 41,542 యూనిట్లు మంజూరయ్యాయి. మొదటి విడతలో 19,519 మంది లబ్ధిదారులకు గొర్రె లు పంపిణీ చేయగా.. రెండోవిడతలో ఎంపికైన 22,043 మంది అయిదేళ్లుగా ఎదురుచూస్తున్నారు. రెండో విడతలో ఎంపికైన లబ్ధిదారులు అప్పులుచేసి తమ వాటా కింద రూ. 31,250 చొప్పున డీడీల రూపంలో చెల్లించారు. గురువారం నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో రెండో విడతలో అర్హులైన వారందరికీ ఏప్రిల్ నుంచి ఆగస్టు నెలాఖరు వరకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకోవడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురించాయి. వచ్చే నెల నుంచి రెండోవిడత గొర్రెల పంపిణీ చేయనున్న క్రమంలో మళ్లీ దళారులు రంగప్రవేశం చేసే అవకాశం ఉంది. మొదటిదఫాలో గొర్రెల పంపిణీ సక్రమంగా చేపట్టలేదన్న ఆరోపణలు వచ్చాయి. కొంతమంది దళారులు స్థానికంగా గొర్రెలను కొనుగోలు చేసి అధికారులకు అప్పజెప్పారనే ఫిర్యాదులు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని గ్రామాల్లో నేరుగా లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేయకుండా డబ్బులతో సరిపెట్టారనే విషయాలు బయటపడ్డాయి. నిర్మల్ జిల్లాలోని మొదటివిడత ఎంపికైన వారికి మహారాష్ట్రలోని సాంప్లి, సతార్ జిల్లాలో గొర్రెలు కొనుగోలు చేయాల్సి ఉన్నా.. అక్కడ గొర్రెలు లభించని పక్షంలో నాందేడ్, భైంసా పరిసర గ్రామాల్లో కొనుగోలు చేశారు. రికార్డుల్లో మాత్రం సాంప్లి, సతార్ జిల్లాల నుంచి కొనుగోలు చేసి తీసుకొచ్చినట్లు రాశారు. మిగతా జిల్లాల్లోనూ ఇలాంటి అక్రమాలు చోటు చేసుకున్నట్లు వెలుగులోకి వచ్చాయి. రెండోవిడత పంపిణీలో అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టితే లబ్ధిదారులకు ప్రయోజనం కలుగుతుంది. ఈ పంపిణీలో దళారుల ప్రవేశం లేకుండా ఉన్నతాధికారులు ముందస్తు జాగ్రత్త వహించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని లబ్ధిదారులు కోరుతున్నారు.

# సర్కారీ విద్యుత్తు బకాయిలే గుదిబండ!



కాగజ్‌నగర్, విద్యుత్తు శాఖకు ప్రభుత్వ బకాయిలే గుదిబండగా మారాయి. వినియోగదారులు, పరిశ్రమలు, వాణిజ్య బకాయిలు వసూలు అవుతున్నా.. సర్కారు కార్యాలయాల బిల్లులు భారీగా పేరుకుపోయాయి. నోటీసులు జారీ చేసినప్పటికి స్పందించక పోవడంతో పలు కార్యాలయాలకు విద్యుత్తును నిలిపివేస్తున్నారు. బకాయిల వసూళ్లకు ప్రత్యేకంగా బృందాలు ఏర్పాటు చేయడంతోపాటు, పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలోని 17 మండలాలు, కాగజ్‌నగర్ పురపాలిక సంఘాలకు సంబంధించి తాగునీటి, విద్యుత్తు వీధి దీపాల విద్యుత్తు బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించాల్సి ఉంటుంది. పంచాయతీలకు మంజూరయ్యే నిధుల నుంచి నెల వారీగా విద్యుత్తు ఛార్జీలు చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించింది. గతంలో ప్రభుత్వం ప్రతి నెలా పట్టణ ప్రగతి పథకం నింద నిధులు మంజూరు చేయగా.. నెలనెలా విద్యుత్తు బకాయిలను చెల్లించింది. ప్రస్తుతం ఆ నిధులు తక్కువ మొత్తంలో రావడంతో బిల్లులను సకాలంలో చెల్లించడం లేదు. దీంతో పేరుకుపోయాయి. వీధి దీపాల నిర్వహణ చేపడుతున్న ఏజెన్సీకి సైతం రూ.కోటికి పైనే బకాయిలు చెల్లించాల్సి ఉండటం గమనార్హం. ప్రభుత్వ కార్యాలయాల్లో బకాయిలు పేరుకుపోతుండటంతో ఎప్పటికప్పుడు అవసరం మేరకు విద్యుత్తును కొనుగోలు చేసుకునేలా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రీపెయిడ్ మీటర్లను బిగించారు. కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ డివిజన్లలో దాదాపు రెండు వందలకు పైగా కార్యాలయాలు, వివిధ పాఠశాలల్లో ప్రీపెయిడ్ మీటర్లను బిగించారు. అయితే ఏడాది గడిచినప్పటికీ.. వాటిని వినియోగించడం లేదు. దీంతో ఏడాదిగా ఆ మీటర్లు నిరుపయోగంగా మారాయి. 2020 మార్చి 3వ తేదీ నుంచి కాగజ్‌నగర్ పట్టణంలోని రహదారులు, భవనాల శాఖ అతిథి గృహ కార్యాలయ విద్యుత్తు బిల్లులు రూ.3.79 లక్షలు చెల్లించక పోవడంతో.. సంబంధిత అధికారులు ఇటీవలే ఆ కార్యాలయానికి విద్యుత్తును నిలిపివేశారు. అయితే ఇప్పటికీ సంబంధిత అధికారులు బకాయిలు చెల్లించకపోవడంతో అంధకారంలో మగ్గుతోంది. వివిధ శాఖల అధికారులు ఆ అతిథి గృహంలో బస చేసేందుకు వచ్చినప్పటికీ, విద్యుత్తు సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నార్చు జిల్లా ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన విద్యుత్తు బిల్లులు రూ.3.79 కోట్లు వరకు బకాయిలు ఉన్నాయి. ఇటీవలే కాగజ్‌నగర్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహ కార్యాలయ బకాయిలు చెల్లించక పోవడంతో సరఫరా నిలిపివేశారు. మిగతా కార్యాలయాలకు సైతం ఇటివలే నోటీసులు జారీ చేశారు. ఇరిగేషన్, ఇతర కార్యాలయాలకు సంబంధించిన బకాయిలు పేరుకుపోవడంతో ఆ కార్యాలయాల విద్యుత్తు సరఫరాను నిలిపివేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 335 పంచాయతీలకు 1,61,740 విద్యుత్తు కనెక్షన్లు ఉండగా.. రూ.94 లక్షలు బకాయిలు పేరుకుపోయాయి. ఇందులో వీధిదీపాల బిల్లులు, మంచినీటి సరఫరాకు సంబంధించిన బిల్లులున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు 679 ఉండగా.. రూ.2.37 కోట్లు బిల్లులు పేరుకుపోయాయి. కాగజ్‌నగర్ పురపాలిక పరిధిలోని 395 విద్యుత్తు దీపాలు, మంచినీటి పథకం, తదితర బకాయిలు దాదాపు రూ.కోటికి పైనే ఉన్నాయి.

# అటకెక్కిన ఈ-పాలన



ఆదిలాబాద్: పాలనలో పారదర్శకత, జవాబుదారీతనంతో పాటు సేవల్లో వేగాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ-పంచాయతీకి శ్రీకారం చుట్టింది. పంచాయతీల ద్వారానే పౌర సేవలు అందించాలని ఇందుకోసం 2015 జనవరిలో పంపిణీ చేసిన కంప్యూటర్లు వృథాగా మారాయి. ఈ-సేవలు ప్రారంభించి ఏడేళ్లు గడిచినా అందిన సేవలు మాత్రం అంతంతమాత్రమే. టీఫైబర్ ద్వారా పంచాయతీల్లో అంతర్జాల సౌకర్యం కల్పించినా పర్యవేక్షణ కొరవడి లక్ష్యం నీరుగారుతోంది. ఈ - పాలన అమలుకు పంచాయతీ భవనాలకు అంతర్జాల సదుపాయం లేదని ఇన్నాళ్లూ దాటవేస్తూ వచ్చిన అధికారులు ఇప్పుడు అది అందుబాటులోకి వచ్చినా తగిన చర్యలు తీసుకోవడం లేదు. జిల్లా వ్యాప్తంగా 468 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో 60 శాతం పంచాయతీ భవనాలకు తెలంగాణ ఫైబర్ నెట్ సంస్థ భూభాగం గుండా ఓఎఫ్‌సీ లైన్ వేసి అంతర్జాల సదుపాయం కల్పించింది. పంచాయతీ భవనాల్లో సర్వర్ ప్యానల్ బాక్సులు, భవనాలపై సోలార్ ఎనర్జీ పాయింట్లను ఏర్పాటు చేసింది. 321 పంచాయతీల్లో అంతర్జాల సదుపాయం అందుబాటులోకి వచ్చింది. మిగిలిన పంచాయతీలు ఏజెన్సీ, అటవీ ప్రాంతాల్లో ఉండటంతో అటవీశాఖ అనుమతులు రావాల్సి ఉందని, అవి వచ్చాక ఆయా పంచాయతీల్లో అంతర్జాల సేవలు అందుబాటులోకి తెస్తామని టీఫైబర్ నెట్ సంస్థ డీఈఈ భరత్ తెలిపారు. అంతర్జాల సేవలు అందుబాటులో ఉన్నా పంచాయతీల్లో ఈ-పాలన' సేవలు ప్రారంభించడం లేదు. ఏ చిన్న పని అయినా మండల కార్యాలయాలకే పరుగు పెట్టాల్సిన పరిస్థితి వస్తోంది. ప్రభుత్వం సరఫరా చేసిన కంప్యూటర్లు కొన్నిచోట్ల కనిపించడం లేదు. ఉన్నచోట మూలనపడి ఉన్నాయి. ఒక్కో పంచాయతీకి ఒక కంప్యూటర్, స్కానర్, ప్రింటర్ తదితర సామగ్రిని పంపిణీ చేశారు. గత సర్పంచులు తమకు కంప్యూటర్లు అప్పగించలేదని ప్రస్తుత సర్పంచులు పేర్కొంటున్నారు. కొన్ని పంచాయతీ భవనాల్లో కంప్యూటర్లు ఉన్నా పని చేయడం లేదు. మరికొన్ని పంచాయతీల్లో గతంలో ఇచ్చిన కంప్యూటర్లను ప్రస్తుత సర్పంచులు, కార్యదర్శులు తమ ఇళ్లకు తీసుకెళ్లి సొంత అవసరాలకు వినియోగిస్తున్నారు. అంతర్జాల సదుపాయం కల్పించిన పంచాయతీ భవనాల్లో కంప్యూటర్లు ఉండి చెడిపోయి ఉంటే వాటికి మరమ్మతులు చేయించి ఈ-పాలన అమలుకు పంచాయతీ కార్యదర్శులు కృషి చేయవచ్చు. ఆ ప్రయత్నమూ జరగటం లేదు. ఉన్నతాధికారులు ప్రశ్నించడం లేదు. ఇది డోప్టాల పంచాయతీ కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్. 2015లో పంపిణీ చేయగా.. ఇన్నాళ్లూ అంతర్జాలం సౌకర్యం లేక పెట్టిన చోట వృథాగా ఉన్నాయి. జిల్లాలోని చాలా పంచాయతీల్లో పెట్టిన చోటే తుప్పుపట్టాయి. పంచాయతీలో గతంలో పంపిణీ చేసిన కంప్యూటర్లకు అంతర్జాల సేవలు లేక మూలనపడ్డాయి. చాలా చోట్ల మరమ్మతుకు వచ్చి పనికిరాకుండా పోయాయి. వీటి కోసం ప్రత్యేకంగా కొత్తగా నిధులంటూ ఏమీ రావడం లేదు. కంప్యూటర్లు ఉన్న చోట పంచాయతీలే మరమ్మతులు చేయించుకుని వినియోగంలోకి తీసుకురావాలి. ఇంకా కొన్ని పంచాయతీల్లో అంతర్జాల సేవలు ప్రారంభం కావాల్సి ఉంది.

# గిట్టుబాటు ధర కోసం రైతుల కొత్త పంథా




జగిత్యాల :ఆరుగాలం కష్టించి పండించిన పంట ఉత్పత్తుల విక్రయంలో రైతులు తమ పంథాను క్రమంగా మార్చుకుంటున్నారు. గతంలో మధ్యవర్తులకు టోకుగా విక్రయించే అన్నదాతలు నేడు తామే స్వయంగా ఉత్పత్తులను అమ్ముతుండగా వినియోగదారుల నుంచి ఆదరణ కనబడుతోంది. జగిత్యాల జిల్లాలో వరి తరువాత ప్రధాన పంట మొక్కజొన్న పంట వచ్చిన సమయంలో పచ్చికంకులను చాలామంది రైతులు పట్టణాలు, పల్లెల్లో వాహనాలపై తిరుగుతూ పెద్దఎత్తున విక్రయించారు. గతంలో కూరగాయలు మాత్రమే ఇలా విక్రయించగా ప్రస్తుతం కర్బూజ కాయలు, పల్లికాయ, లో దోసకాయలు, పండుమిరప, ఎండు మిరపకాయలు, నువ్వులు, అలసందలు, అనపకాయ, పెసలు, మినుములు, కందులు, ఆవాలు, ధనియాలు, ఉలవలు, ఉల్లిగడ్డలు, ఎల్లిగడ్డలు, మామిడి, సీతాఫల్, బొప్పాయి, తైవాన్‌జామతో పాటుగా మల్లె, బంతి తదితర పూలనుకూడా చాలామంది రైతులు నేరుగా విక్రయిస్తు న్నారు. కొంతమంది రైతులైతే తాము పండించిన సన్నధాన్యాన్ని మరాడించి బియ్యాన్ని కూడా నేరుగా విక్రయిస్తూ లాభాలు పొందుతున్నారు. రైతులు వ్యక్తిగతంగా, మహిళా సంఘాలద్వారా పసుపు, మిరప, ధనియాలు తదితర పొడులు, పిండిలను, నువ్వులు, వేరుసెనగ నూనెను విక్రయిస్తుండగా మరికొందరు అడుగు ముందుకేసి ఆన్‌లైన్‌లోనూ ఆర్డర్లను తీసుకుని ఉత్పత్తులను సరఫరా చేస్తుండటం నూతన ఒరవడిని తెలుపుతోంది. జగిత్యాల జిల్లాలోని చాలామంది రైతులు స్థానికంగా పల్లెల్లో తిరుగుతూ నేరుగా ఉత్పత్తులను అమ్ముతుండగా కొందరు మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, ఆర్మూర్ జిల్లాలకూ తమ ఉత్పత్తులను తీసుకెళ్తున్నారు. సాధారణ రోజులతోపాటుగా వారసంతలు జరిగే ప్రదేశాలకూ తమ ఉత్పత్తులను తీసుకెళ్లి వినియోగదారులకు విక్రయిస్తున్నారు. దీంతో మధ్యవర్తుల జోక్యం తగ్గి రైతుకు మంచి ధర వస్తోంది. వినియోగదారులకు తాజా సరకులు తక్కువ ధరకే ఇళ్లచెంతకు వస్తుండటంతో ఒకరిని చూసి మరో రైతు తమ పంట ఉత్పత్తులను విక్రయించడానికి ఇదే పంథాను అవలంబిస్తున్నారు. ఈ క్రమంలో మక్క, వేరుసెనగ తదితరాలను ఆరబెట్టే శ్రమ, కూలీల ఖర్చుకూడా రైతులకు కలిసివస్తోంది. ఉత్పత్తులను ఆరబెట్టి అమ్మినపుడు కొన్నిసార్లు మద్దతు ధరకన్నా తక్కువగా ధరలుండి రైతులు నష్టపోతుండగా పచ్చి ఉత్పత్తులను నేరుగా అమ్మినపుడు మద్దతుకన్నా అధికంగానే చేతికందుతోంది.

# గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నేరం




పెద్దపల్లి :గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్ష చట్ట విరుద్ధమని జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్ తెలిపారు. జిల్లా కార్యాలయంలో నిర్వహించిన గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం జిల్లా సలహా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు చట్టం పరిధిలోని నిబంధనలు పాటించాలని సూచించారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తే మూడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధించనున్నామని వెల్లడించారు. జిల్లాలోని పది స్కానింగ్ కేంద్రాల్లో తనిఖీలు చేస్తున్నామని పేర్కొన్నారు. తల్లిగర్భంలో ఉన్నప్పుడు శిశువు ఆడా, మగ అని తేల్చరాదన్నారు. జిల్లాలో వెయ్యి మంది మగ పిల్లలకు 948 మంది ఆడపిల్లలు జన్మిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆసుపత్రి ఆర్‌ఎం భీష్మ, కమిటీ సభ్యులు రాజగోపాల్, రాజమౌళి, కేవీ సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# భారీగా దరఖాస్తులు.. విచారణలో లోపాలు



గోదావరిఖని:రామగుండం ప్రాంతంలో రెండు పడక గదుల ఇళ్ల దరఖాస్తు లు భారీగా వచ్చినప్పటికీ అర్హుల జాబితా తయారు చేయడంలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విచారణ విషయంలో ప్రజలు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. భారీ ఎత్తున తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని అనర్హులను అర్హుల జాబితాలో చేర్చారంటూ ప్రశ్నిస్తున్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లను కేటాయించేందుకు దరఖాస్తులు ఆహ్వానించారు. మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి అధికారులు విచారణ చేపట్టారు. ఈ విచారణ పక్కాగా జరగలేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంలో తహసీల్దార్ కార్యాలయానికి ఫిర్యాదులు వస్తున్నాయి. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నిర్మించిన ఇళ్లను కేటాయించేందుకు ఫిబ్రవరి 7 నుంచి 20 వరకు మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించారు. ఫిబ్రవరి 24 వరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సేకరించారు. ప్రస్తుతం అర్హుల జాబితాను ప్రకటించడంతో దరఖాస్తుదారులు చాలామంది రామగుండం తహసీల్దార్ కార్యాలయం వెళ్లి ఫిర్యాదు చేస్తున్నారు. పేదలకు కేటాయించేందుకు నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లను ఇప్పిస్తామంటూ కొంతమంది దళారులు నిరుపేదలను నమ్మించి వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రామగుండం నగరపాలక ప్రాంతంలో మొత్తం 600 గృహాలు నిర్మించారు. వాటిని కేటాయించేందుకు ఇప్పటి వరకు ఎలాంటి విధానం అమలు చేస్తారన్నది అధికారులు ప్రకటించలేదు. కేవలం దరఖాస్తులు చేసుకోవడంతో పాటు వాటిపై విచారణ మాత్రమే చేసి జాబితాను సిద్ధం చేశారు. జిల్లా పాలనాధికారి సమక్షంలోనే ఇళ్ల కేటాయింపు జరుగుతుంది. అయితే వీటితో సంబంధం లేకుండా ఇళ్లను ఇప్పిస్తామంటూ అమాయకుల దగ్గర కొంత మంది డబ్బులు వసూలు చేస్తున్నట్లు వినికిడి. దరఖాస్తు దారులకు ఎలాంటి సందేహం ఉన్నా ఫిర్యాదు చేయండి. ఈనెల 10 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తాం. అర్హుల జాబితాలో ఏమైనా తప్పులున్నట్లు అనిపించినా మా దృష్టికి తీసుకురండి. మళ్లీ విచారణ చేస్తాం. అర్హులనుకునే వారు సైతం తొలగించిన జాబితాలో ఉంటే దరఖాస్తు చేసుకోవాలి. వారి వివరాలు సేకరిస్తాం.